MOFPI

## ఆత్మనిర్భర్ భారత్

# "పి ఎం ఫార్మలైజెషన్ అఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజస్ స్కీం (PM FME Scheme)"

## అమలు కోసం మార్గదర్శకాలు




నమోదు



చేయూత మద్దతు



DPR మరియు FUP లు



రాయితీ కోసం దరఖాస్తు




బ్యాంకు అనుసంధానం



సాంకేతిక నవీకరణ



FPO లు/ SHG లు/ సహకార సంస్థలకు మద్దతు



సాధారణ మౌలిక సదుపాయాలు



బ్రాండింగ్ మరియు మార్కెటింగ్

# వోకల్ ఫర్ లోకల్

सत्यमेव जयते

**ఆహార శుద్ధీకరణ పరిశ్రమల మంత్రిత్వ శాఖ**

**భారత ప్రభుత్వం**

పంచశీల్ భవన్, ఆగస్టు క్రాంతి మార్గ్, న్యూ ఢిల్లీ - 110049

వెబ్సైటు: www.mofpi.nic.in

విషయసూచిక

1.0 నేపథ్యం....................................................................................................4

2.0 ఒక జిల్లా ఒక ఉత్పత్తి.........................................................................................5

3.0 పథకం భాగాలు...........................................................................................6

4.0 వ్యక్తిగత వర్గం ...........................................................................................7

5.0 సమూహ వర్గం............................................................................................8

6.0 సాధారణ మౌళిక సదుపాయాలు కొరకు మద్దతు.............................................10

7.0 బ్రాండింగ్ మరియు మార్కెటింగ్ మద్దతు ...................................................11

8.0 సామర్ధ్యము పెంపు & పరిశోధన.............................................................13

9.0 సంస్థాగత నిర్మాణం.....................................................................................16

10.0 అధ్యయనాలు & నివేదికలు..........................................................................26

11.0 ప్రాజెక్ట్ అమలు ప్రణాళిక (PIP)..................................................................26

12.0 నిధుల బట్వాడా.........................................................................................27

13.0 రుణ అనుసంధానం ....................................................................................29

14.0 ఎమ్ఐఎస్.................................................................................................30

15.0 నిపుణుల సంస్థల ఎంపిక.............................................................................31

16.0 సమీకరణ..................................................................................................31

# సంక్షిప్తాలు మరియు ఎక్రోనింస్

| | |
|---|---|
| DPR | సవిస్తర ప్రాజెక్ట్ రిపోర్ట్ |
| DLC | జిల్లా స్థాయి కమిటీ |
| FPI | ఆహార శుద్ధీకరణ ఇండస్ట్రీ |
| FPO | రైతు ఉత్పత్తిదారుల సంస్థ |
| FUP | ఫర్మ్ స్థాయి  నవీకరణ  ప్రణాళిక |
| GOI | భారత ప్రభుత్వం |
| FME | సూక్ష్మ (మైక్రో)  ఎంటర్ ప్రైజెస్ యొక్క ఫార్మాలైజేషన్ |
| IA | అమలు చేసే ఏజెన్సీ |
| IMEC | ఇంటర్ మినిస్టీరియల్ ఎంపవర్డ్ కమిటీ |
| IIFPT | ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఆహార శుద్ధీకరణ టెక్నాలజీ |
| MIS | నిర్వహణ సమాచార వ్యవస్థ |
| MoFPI | ఆహార శుద్ధీకరణ ఇండస్ట్రీస్ మంత్రిత్వశాఖ |
| MoU | అవగాహనా పత్రం |
| MSDE | నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత్వ మంత్రిత్వశాఖ |
| MSME | సూక్ష్మ (మైక్రో), చిన్న మరియు మధ్యతరహా ఎంటర్ ప్రైజ్ |
| NABARD | నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ |
| NCDC | నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ |
| NIFTEM | నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ ఫుడ్ టెక్నాలజీ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ అండ్ మేనేజ్మెంట్ |
| NGO | ప్రభుత్వేతర సంస్థలు |
| NRLM | జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ |
| ODOP | ఒక జిల్లా ఒక ఉత్పత్తి |
| PEC | ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ |
| PIP | ప్రాజెక్ట్ అమలు ప్రణాళిక |
| PMKSY | ప్రధానమంత్రి కిసాన్  సంపద యోజన |
| PMU | ప్రాజెక్ట్ నిర్వహణ సంస్థ |
| R&D | పరిశోధన మరియు అభివృద్ధి |
| RP | రిసోర్స్ పర్సన్ |
| SC | షెడ్యూల్ కులం |
| ST | షెడ్యూల్ తెగ |
| SHG | స్వయం సహాయక బృందం |
| SIDBI | స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్ మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా |
| SLAC | రాష్ట్ర స్థాయి ఆమోద కమిటీ |
| SNA | రాష్ట్ర నోడల్ ఏజెన్సీ |
| SRLM | రాష్ట్ర గ్రామీణ జీవనోపాధి మిషన్ |
| TOR | రిఫరెన్స్ నిబంధనలు |
| UT | కేంద్రపాలిత ప్రాంతం |

## 1.0 నేపథ్యం

### 1.1 అవలోకనం

1.1.1 దేశంలోని అసంఘటిత ఆహార తయారీ రంగంలో దాదాపు 25 లక్షల నమోదుచేయని మరియు అనధికారికమైన ఆహార తయారీ సంస్థలు ఉన్నాయి. కేవలం 7% పరిశ్రమ మరియు యంత్రాలలో పెట్టుబడి మరియు చెల్లించవలసిన రుణాలు 3% తో, అసంఘటిత సంస్థలు 74% ఉపాధికి (వీటిలో మూడవవంతు మహిళలు), 12% ఉత్పాదకతకు మరియు 27% ఆహార తయారీ రంగంలో అదనపు విలువకు దోహద పడుతున్నాయి. వీటిలో దాదాపు 66% సంస్థలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. వాటిలో 80% కుటుంబ ఆధారిత సంస్థలు[1]. వీటిలో ఎక్కువ భాగం ఆ సంస్థల పెట్టుబడి, పరిశ్రమ మరియు యంత్రాలు ఆర్థిక లావాదేవీల ఆధారంగా చిన్న తయారీ విభాగాల వర్గంలోకి వస్తాయి

1.1.2 భారతదేశంలో అసంఘటిత ఆహార తయారీ పరిశ్రమ సవాళ్ళని ఎదుర్కొంటుంది. అవి దాని ఎదుగుదలని నియంత్రిస్తూ అభివృద్ధిని మరియు పని తీరును బలహీనపరుస్తున్నాయి. ఈ సవాళ్లు: (ఎ) ఉత్పాదకత మరియు ఆవిష్కరణ లేకపోవడం, దీనికి కారణం ఉత్పత్తి ప్యాకేజింగ్ యంత్రాల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మీద, వాటి పనితీరు మీద, నిర్వాహకులకు పరిమిత నైపుణ్యం మాత్రమే కలిగి ఉండడం. (బి) నాణ్యత మరియు ఆహారభద్రతా నియంత్రణ వ్యవస్థలలో లోపాలు ఉండడం మరియు పరిశుభ్రమయిన మంచి తయారీ విధానాల మీద సరైన అవగాహన లేకపోవడం. (సి) మంచి పేరు మరియు బ్రాండింగ్ & మార్కెటింగ్ నైపుణ్యాలు లేకపోవడం, సరైన సరఫరా వ్యవస్థలతో అనుసంధానించలేకపోవడంలాంటివి.
(డి) మూలధనలోపం మరియు బ్యాంకులు రుణాలు తక్కువగా ఇవ్వడం.

1.1.3 అసంఘటిత చిన్న ఆహార తయారీ సంస్థలకు, నైపుణ్యశిక్షణ , వ్యవస్థాపకత, సాంకేతికత, రుణాలు మరియు వర్తకపు రంగాలలో విస్తృత చేయూత అవసరం. అసంఘటిత చిన్న ఆహార తయారీ సంస్థల మేలుకోసం రాష్ట్రప్రభుత్వం చురుకుగా చర్యలు చేపట్టడం ఎంతో అవసరం. గత దశాబ్దకాలంలో రాష్ట్ర మరియు కేంద్రప్రభుత్వాలు రైతుల మరియు మహిళల స్వయంసహాయక బృందాలు (స్వయం సహాయక సంఘాలు) రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (FPO) నిర్వహించడానికి విస్తృతమైన ప్రయత్నాలు చేసాయి. స్వయం సహాయక సంఘాలు పొదుపులో గణనీయమైన పురోగతిని సాధించాయి. వారు తిరిగి చెల్లించే రికార్డులో NPA 97% స్థాయి ఉత్తమమైనది. ప్రభుత్వాలు స్వయంసహాయక సంఘాలు వివిధ తయారీ మరియు సేవల కార్యకలాపాలను ఆహార తయారీతో సహా చేపట్టడానికి కావాల్సిన అన్ని అవకాశాలు ఇచ్చే ప్రయత్నాలు చేసాయి. అంతేకాక కొన్ని ప్రభుత్వ పథకాలు FPOలు SHGల పెట్టుబడికి, వ్యాపారలావాదేవీలు పెంచుకోవటానికి సహాయంగా ఉన్నాయి

1.1.4 ఈ పథకానికి కేంద్రప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూరుతుంది . దీనిని చిన్న సంస్థలు ఎదుర్కొంటున్న సవ్వాళ్లు అధిగమించడానికి, మరియు సమూహాల, సహకార సంస్థల పూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి, ఈ సంస్థల పనితీరు మెరుగుపరచడానికి, మరియు క్రమబద్ధీకరణకు సహకరించడానికి రూపొందించారు.

### 1.2 లక్ష్యాలు

1.2.1 ఈ పథకం యొక్క ఉద్దేశ్యం:

i) ఆహార తయారీ పరిశ్రమ యొక్క వ్యక్తిగత అసంఘటిత చిన్న సంస్థల మధ్య పోటీతత్వాన్ని మెరుగుపరచడం మరియు విభాగాల యొక్క లాంఛనప్రాయీకరణ మరియు

[1]NSSO, 2015

ii) రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (FPO), స్వయం సహాయక బృందాలు (SHG) మరియు ఉత్పత్తిదారుల సహాయకుల యొక్క మొత్తం విలువైన సంబంధాలకు మద్దతు ఇవ్వటం.

## 1.3 ఆశయాలు

1.3.1 ఈ పథకం యొక్క ఆశయాలు, సూక్ష్మ (మైక్రో)సంస్థల యొక్క సామర్థ్యాన్ని పెంపొందించడం, తద్వారా:

i) ఇప్పటికే ఉన్న సూక్ష్మ (మైక్రో) ఆహార శుద్ధీకరణ వ్యవస్థాపకుల ద్వారా FPOలు, స్వయంసహాయక బృందాలు మరియు సహకార సంఘాలకు రుణసదుపాయ అవకాశాలు మెరుగుపరచడం. ;
ii) బ్రాండింగ్ మరియు మార్కెటింగ్ ని బలోపేతం చేయడం ద్వారా వ్యవస్థీకృత సరఫరా విధానంతో ఏకీకృతం చేయడం;
iii) ఇప్పటికే ఉన్న 2,00,000 సంస్థలను లాంఛనప్రాయ విధానాలలోనికి పరివర్తన చెందడానికి మద్దతు ఇవ్వటం;
iv) సాధారణ సేవలైన, ఉమ్మడి తయారీ విధానం, ప్రయోగశాలలు, నిల్వ, ప్యాకేజింగ్, మార్కెటింగ్, ఇంక్యూబేషన్ సెంటర్ వంటి వాటికి ఎక్కువ అవకాశాలు కల్పించడం;
v) సంస్థలను, ఆహార శుద్ధీకరణ విభాగంలో పరిశోధన మరియు శిక్షణలను బలోపేతం చేయడం. మరియు
vi) సంస్థలకు నిపుణత మరియు సాంకేతికతకు మద్దతుకు అవకాశాలు పెంచటం జరిగింది.

## 1.4 వ్యయం

1.4.1 ఈ పథకం ద్వారా ఐదేళ్లలో అనగా 2020-21 నుంచి 2024-25 వరకు రూ.10 వేల కోట్ల నిధులు ఖర్చు చేసే అవకాశం ఉంది. ఈ పథకం కింద ఖర్చును కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల మధ్య 60:40 నిష్పత్తిలో పంచుకోవాల్సి ఉంటుంది. అలాగే ఈశాన్య, ఉత్తర, హిమాలయ రాష్ట్రాలు 90:10 నిష్పత్తిలో, శాసనసభతో UT లు 60:40 నిష్పత్తిలో మిగిలిన UT లకు కేంద్రము 100 శాతం భరిస్తుంది.

## 1.5 కవరేజీ

1.5.1 ఈ పథకం కింద 2,00,000 చిన్న ఆహార తయారీ సంస్థలకు నేరుగా రుణ అనుసంధాన రాయితీ అందించబడుతుంది. ఈ రంగం యొక్క వృద్ధిని వేగవంతం చేయడానికి తగినంత సాధారణ మౌళిక సదుపాయాల సహకారం మరియు సంస్థాగత నిర్మాణరంగానికి మద్దతు ఇవ్వబడుతుంది.

## 2.0 ఒక జిల్లా ఒక ఉత్పత్తి

**2.1** సాధారణ సేవలకు, పెట్టుబడులను సంపాదించడానికి, ఉత్పత్తులను విక్రయించడానికి మరియు ఆ పథకం ప్రయోజనాలు పొందడం కొరకు ఈ పథకం ఒక జిల్లా ఒక ఉత్పత్తి (ODOP) విధానాన్ని అవలంభిస్తుంది. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం ODOP ద్వారా వేల్యూ చైన్ అభివృద్ధికి ఫ్రేమ్ వర్కుని అందించడం. ఒక జిల్లాలో ఒకటి కంటే ఎక్కువ ODOP ఉత్పత్తుల సమూహాలు ఉండవచ్చు. ODOP సమూహము ఉత్పత్తి నైసర్గికంగా ఒకే రాష్ట్రంలో పక్క పక్క జిల్లాల్లో ఉండవచ్చు.

**2.2** జిల్లాల ఆహార ఉత్పత్తిని రాష్ట్రాలు గుర్తిస్తాయి. తక్కువ జీవితకాలం ఉన్న ఉత్పత్తుల మీద పథకం దృష్టి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక అధ్యయనం చేస్తుంది. ODOP తక్కువ జీవితకాల ఉత్పత్తి ఆధారిత లేదా తృణధాన్యాల ఆధారిత ఉత్పత్తి లేదా జిల్లాలో విస్తృతంగా ఉత్పత్తి చేయబడుతున్న ఆహార ఉత్పత్తి మరియు వారి అనుబంధ రంగానిది కావొచ్చు. అటువంటి ఉత్పత్తుల యొక్క జాబితాలో మామిడి, బంగాళాదుంప, లిచి, టమోటా,

కర్రపెండలం, కిన్ను, భుజియా, పాలకోవా, అప్పడాలు, ఊరగాయ, తృణధాన్యాల ఆధారిత ఉత్పత్తులు, చేపలు, పౌల్ట్రీ, మాంసం అలాగే జంతువుల మేత వంటివి వస్తాయి. దీనికి అదనంగా, కొన్ని ఇతర సంప్రదాయ మరియు సృజనాత్మక ఉత్పత్తులకు కూడా ఈ పథకం కింద మద్దతు ఇవ్వబడుతుంది. ఉదాహరణకు గిరిజన ప్రాంతాల్లో విరివిగా దొరికే తేనె, చిన్న అటవీ ఉత్పత్తులు, సంప్రదాయ భారతీయ వనమూలికలు, పసుపు, ఉసిరి మొదలైనవి. వ్యవసాయ ఉత్పత్తి, వాటి శుద్ధీకరణతో పాటుగా వ్యర్థాలు ని తగ్గించే చర్యలు, సరైన నాణ్యత పరీక్ష, నిల్వ మరియు మార్కెటింగ్ కొరకు మద్దతు. వేస్ట్ టూ వెల్త్ సహా సృజనాత్మక ఉత్పత్తుల కొరకు మద్దతు కూడా ఈ పథకం లో అందించబడుతుంది.

**2.3** మూలధన పెట్టుబడి కొరకు ఇప్పటికే ఉన్న వ్యక్తిగత సూక్ష్మ (మైక్రో) పరిశ్రమలకు మద్దతు ఇవ్వడం కొరకు, ODOP ఉత్పత్తిలను ఉత్పత్తి చేసే వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. అయితే, ఇతర ఉత్పత్తులను ఉత్పత్తి చేసే ప్రస్తుత సంస్థ లకు కూడా మద్దతు ఇవ్వబడుతుంది. గ్రూపుల ద్వారా పెట్టుబడి పెట్టబడినట్లయితే, ODOP ఉత్పత్తి ల్లో ఇమిడి ఉండే వారికి మద్దతు ఇవ్వబడుతుంది.

**2.4** అటువంటి జిల్లాల్లో ఇప్పటికే ఆ ఉత్పత్తులను ప్రాసెస్ చేస్తున్న సంఘాలకు తగినంత సాంకేతిక, ఆర్థిక మరియు వ్యవస్థాపకత కలిగిన వారికి మాత్రమే మద్దతు ఇవ్వబడుతుంది.

**2.5** కొత్త సంస్థలు, వ్యక్తులు లేదా గ్రూపుల కొరకు మాత్రమే ODOP ఉత్పత్తులకు మద్దతు ఇవ్వబడతాయి.

**2.6** సాధారణ మౌళిక సదుపాయాలు మరియు మార్కెటింగ్ & బ్రాండింగ్ కు మద్దతు ODOP ఉత్పత్తుల కొరకు మాత్రమే ఇవ్వబడుతుంది. రాష్ట్ర లేదా ప్రాంతీయ స్థాయి లో మార్కెటింగ్ & బ్రాండింగ్ కొరకు మద్దతు ఇచ్చే సందర్భంలో, ఆ ఉత్పత్తి ODOP గా లేని జిల్లాల్లోని అదే ఉత్పత్తులను కూడా చేర్చవచ్చు.

**2.7** వ్యవసాయ ఎగుమతి విధానం కింద ఎగుమతులకు మద్దతు కోసం క్లస్టర్ విధానంలో వ్యవసాయ పంటలపై వాణిజ్య శాఖ దృష్టిసారిస్తుంది మరియు వ్యవసాయ మంత్రిత్వశాఖ కూడా ప్రయోజనం కలిగిన జిల్లాల్లో నిర్దిష్ట వ్యవసాయ- ఉత్పత్తి అభివృద్ధి కొరకు క్లస్టర్ విధానంలో దృష్టిసారిస్తుంది. అనేక రాష్ట్రాలు ఇదే విధమైన క్లస్టర్ ఆధారిత అభివృద్ధిని స్వీకరించాయి. ODOP విధానం ద్వారా సాధారణ సదుపాయాలు మరియు ఇతర మద్దతు సర్వీసులను అందించడం సులభతరం అవుతుంది.

## 3.0 పథకం భాగాలు

**3.1** ఈ కార్యక్రమంలో నాలుగు స్థూల భాగాలు ఉన్నాయి.

i) సూక్ష్మ (మైక్రో) సంస్థల వ్యక్తిగత మరియు గ్రూపులకు మద్దతు;
ii) బ్రాండింగ్ మరియు మార్కెటింగ్ మద్దతు;
iii) సంస్థల బలోపేతానికి మద్దతు
iv) సరైన ప్రాజెక్ట్ నిర్వహణ ఫ్రేమ్ వర్క్ ని ఏర్పాటు చేయడం

**3.2** ఈ కాంపోనెంట్ ల వివరాలు దిగువ వివరించబడ్డాయి.

## 4.0 వ్యక్తిగత ఆహార శుద్ధీకరణ సూక్ష్మ (మైక్రో) సంస్థలకు మద్దతు

**4.1** వ్యక్తిగత ఆహార శుద్ధీకరణ సూక్ష్మ (మైక్రో) సంస్థలకు 35% రుణ అనుసంధాన మూలధన రాయితీ అర్హత కలిగిన ప్రాజెక్ట్ వ్యయం లో గరిష్టంగా రూ. 10.0 లక్షల చొప్పున అందించబడుతుంది. లబ్ధిదారుని యొక్క వాటా ప్రాజెక్ట్ వ్యయంలో కనీసం 10% ఉండాలి, మిగిలిన మొత్తం బ్యాంకు నుంచి రుణం గా ఉండాలి.

### 4.2 ఈ పథకం కింద వ్యక్తిగత సూక్ష్మ (మైక్రో) సంస్థలకు అర్హత ప్రమాణాలు:

i. కార్యకలాపాలలో ఇప్పటికే ఉన్న సూక్ష్మ (మైక్రో) ఆహార శుద్ధీకరణ సంస్థలు;

ii. ఇప్పటికే ఉన్న సంస్థలు ODOP ఉత్పత్తుల కింద నమోదు కొరకు SLUP ద్వారా లేదా రిసోర్స్ పర్సన్ ద్వారా భౌతిక ధ్రువీకరణ చేయబడి ఉండాలి. విద్యుత్ పవర్ ఉపయోగించే సంస్థల విషయంలో, కార్యకలాపాల్లో ఉన్నట్లు విద్యుత్ బిల్లు ఆధారంగా పనిచేస్తుంది. ఇతర సంస్థల కొరకు, ఇప్పటికే ఉన్న కార్యకలాపాలు, నిల్వలు, యంత్రాలు మరియు అమ్మకాలు ప్రాతిపదికగా ఉంటాయి;

iii. సంస్థలో నమోదు కానిది మరియు 10 మంది కంటే తక్కువ మంది కార్మికులను నియమించి ఉండాలి;

iv. సంస్థ ముఖ్యంగా జిల్లా యొక్క ODOPలో గుర్తించబడ్డ ఉత్పత్తి లో నిమగ్నం కావాలి. ఇతర సూక్ష్మ (మైక్రో) సంస్థలను కూడా పరిగణనలోకి తీసుకోవచ్చు;

v. దరఖాస్తుదారునికి సంస్థ మీద యాజమాన్య హక్కు ఉండాలి;

vi. సంస్థ యొక్క యాజమాన్య హోదా యాజమాన్య/భాగస్వామ్య సంస్థ కలిగి ఉండాలి;

vii. దరఖాస్తుదారుడు 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు కలిగి ఉండాలి మరియు కనీసం VIII తరగతి ఉత్తీర్ణత విద్యార్హతగా కలిగి ఉండాలి;

viii. ఒక కుటుంబం నుంచి కేవలం ఒక వ్యక్తి మాత్రమే ఆర్థిక సాయం పొందడానికి అర్హత కలిగి ఉంటారు. "కుటుంబం" అనగా దరఖాస్తుదారునితో, జీవిత భాగస్వామి మరియు పిల్లలు ఉంటారు;

ix. లాంఛనప్రాయం చేయడానికి మరియు ప్రాజెక్ట్ ఖర్చులో 10% వాటాగా అందజేయడానికి మరియు బ్యాంక్ రుణాన్ని పొందడానికి సుముఖత;

x. భూమి యొక్క ఖర్చును ప్రాజెక్ట్ వ్యయంలో చేర్చరాదు. సిద్ధం కాబడిన నమూనా యొక్క ఖర్చు అదేవిధంగా దీర్ఘకాలిక లీజ్ లేదా అద్దె గృహం ను ప్రాజెక్ట్ ఖర్చులో చేర్చవచ్చు. ప్రాజెక్ట్ ఖర్చులో చేర్చాల్సిన అద్దె గృహం యొక్క లీజ్ అద్దె గరిష్టంగా 3 సంవత్సరాల కాలం మాత్రమే ఉండాలి.

### 4.3 వ్యక్తిగత ఆహార శుద్ధీకరణ సూక్ష్మ (మైక్రో) సంస్థల కొరకు ఎంపిక ప్రక్రియ

4.3.1 మద్దతు కొరకు ఇప్పటికే ఉన్న సంస్థలను గుర్తించడం అనేది ద్విముఖ ప్రక్రియ ద్వారా జరుగుతుంది. ఒక జిల్లా ఒక ఉత్పత్తి విధానం ఆధారంగా, జిల్లాలోని ఆ ఉత్పత్తిలో నిమగ్నమైన సంస్థలకు మద్దతు అందించబడుతుంది. ఇతర సంస్థలకు కూడా మద్ధతు ఇవ్వబడుతుంది.

4.3.2 ఈ పథకం కింద ప్రయోజనాలు పొందేందుకు ఆసక్తి ఉన్న వారి నుంచి సంస్థల కొరకు నిరంతర ప్రాతిపదికన జిల్లా స్థాయిలో దరఖాస్తులు ఆహ్వానించబడతాయి. రిసోర్స్ పర్సన్లు (RPలు) వివిధ క్లస్టర్ల యొక్క అధ్యయనంని చేపట్టాలి మరియు పథకం కింద ప్రయోజనాలను పొందే సంభావ్యతను చూపించే సంస్థలను గుర్తించవలెను. నేరుగా అందుకున్న దరఖాస్తుల కొరకు, RPలు స్థల ధ్రువీకరణ మరియు వారి యొక్క సామర్థ్యాన్ని మదింపు చేయడం కొరకు తగిన జాగరూకతతో పనిచేస్తారు.

4.3.3 RPల ద్వారా నేరుగా గుర్తించబడిన సంస్థలు మరియు అందుకున్న దరఖాస్తుల ఆధారంగా అన్ని సంభావ్య దరఖాస్తులు జిల్లా స్థాయి కమిటీ ముందు సమర్పించబడతాయి. ప్రతి సంస్థకు RP సమర్పించిన నివేదికను జిల్లా స్థాయి కమిటీ అధ్యయనం చేసి ఆసక్తి ఉన్న వారిని ఇంటర్వ్యూ చేయాలి.

4.3.4 ప్రతి సంస్థ కొరకు RP ద్వారా చేయాల్సిన జాగరూకతకు దిగువ పేర్కొన్న వివరాలు ఉండాలి:

i) సంస్థ యొక్క వార్షిక టర్నోవర్;

ii) సంస్థ ద్వారా చెల్లింపుల యొక్క గత చరిత్ర;

iii) ప్రస్తుతం ఉన్న మౌళిక సదుపాయాలు;

iv) బ్యాక్ వర్డ్ మరియు ఫార్వర్డ్ అనుసంధానాలు;

v) క్లస్టర్లకు సామీప్యం;

vi) సంస్థ యొక్క మార్కెటింగ్ అనుసంధానాలు.

4.3.5 జిల్లా స్థాయి కమిటీ/ SNA ద్వారా సిఫారసు చేయబడ్డ కేసుల కొరకు, సంస్థ నవీకరణ కొరకు బ్యాంకు రుణాన్ని పొందుటకు DPR తయారు చేయడంలో RPలు వారికి సహాయపడాలి. రుణం మంజూరు కోసం అవసరమైన పత్రాలు తో పాటు డీపీఆర్ ను బ్యాంకులకు సమర్పించాలి.

**4.4** ODOP బేస్ లైన్ అధ్యయనం అటువంటి కొత్త పెట్టుబడుల యొక్క అవసరాన్ని/ సంభావ్యతను త్రోసిపుచ్చినట్లయితే, కొత్త సంస్థలను ఎంచుకోవడం కొరకు పైన పేర్కొన్న ప్రక్రియ వర్తించబడుతుంది.

**4.5** మద్ధతు అందించబడే వ్యక్తిగత సూక్ష్మ (మైక్రో) సంస్థల జాబితాను DLC స్థాయిలో లేదా SNA స్థాయిలో ఏ స్థాయిలో ఖరారు చేయాలనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాలి. అదే విధంగా, సమూహాలు, ఉమ్మడి మౌళిక సదుపాయాలు & మార్కెటింగ్ & బ్రాండింగ్ ద్వారా మూలధన పెట్టుబడి కోసం అనువర్తనాలకోసం, అనువర్తనాలను సమర్పించడంలో DLC/SNA పాత్రను రాష్ట్రాలు నిర్ణయించాలి.

## 5.0 సమూహ వర్గం

**5.1** ఈ పథకం FPOలు/స్వయం సహాయక సంఘాలు వంటి సమూహాలు, వాటి యొక్క మొత్తం వేల్యూ చైన్ లో సార్టింగ్, గ్రేడింగ్, పరీక్షించడం, నిల్వ, సాధారణ శుద్ధీకరణ, ప్యాకేజింగ్, మార్కెటింగ్, వ్యవసాయ-ఉత్పత్తి శుద్ధీకరణ మరియు పరీక్షా ప్రయోగశాలలకు మద్ధతు ఇస్తుంది.

### 5.2 రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (FPOs)/నిర్మాత సహకార సంస్థలు

5.2.1 FPOలు మరియు నిర్మాత సహకార సంస్థలకు దిగువ మద్ధతు ఇవ్వబడుతుంది:

i) 35% రుణ అనుసంధానంతో రాయితీ మంజూరు;

ii) శిక్షణ మద్దతు ;

iii) రాయితీ యొక్క గరిష్ఠ పరిమితి సందర్భానుసారం సిఫారసు చేయబడ్డ విధంగా ఉంటుంది.

5.2.2 సహకార సంస్థలు/FPOల కొరకు అర్హతా ప్రమాణాలు:

i) ODOP ఉత్పత్తి శుద్ధీకరణ లో నిమగ్నం కావాలి;

ii) దీనికి కనీసం రూ.కోటి టర్నోవర్ ఉండాలి.

iii) ప్రతిపాదించబడ్డ ప్రాజెక్ట్ యొక్క ఖర్చు ప్రస్తుత టర్నోవర్ కంటే ఎక్కువగా ఉండరాదు;

iv) ఉత్పత్తి శుద్ధీకరణ లో సభ్యులకు కనీసం 3 సంవత్సరాల అనుభవం మరియు తగినంత జ్ఞానం ఉండాలి.

v) సహకార సంస్థ /FPOకు, పని మూలధనం కొరకు ప్రాజెక్ట్ ఖర్చు మరియు మార్జిన్ మనీ నుండి 10% చేరుకోవడం కొరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరు లేదా తగిన అంతర్గత వనరులు ఉండాలి.

## 5.3 స్వయం సహాయక బృందాలు (SHGs)

5.3.1 అనేక స్వయం సహాయక సంస్థలు ఆహార శుద్ధీకరణ కార్యకలాపాలను చేపడుతున్నాయి. SHGలకు దిగువ మద్దతు ను అందించాలని పథకం ప్రతిపాదిస్తోంది:

5.3.2 **విత్తన పెట్టుబడి**:

i) ప్రతి SHG సభ్యుడికి విత్తన పెట్టుబడి @ రూ.40,000/ మరియు చిన్న సాధనాలు కొనుగోలు చేయడం కొరకు పథకం కింద పని మూలధనం అందించబడుతుంది.

ii) విత్తన పెట్టుబడి ఇవ్వడంలో ODOP ఉత్పత్తిలో నిమగ్నమైన స్వయం సహాయక బృందాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది;

iii) స్వయం సహాయక బృంద సభ్యులు అందరూ కూడా ఆహార శుద్ధీకరణలో పాల్గొనకపోవచ్చు. అందువల్ల, విత్తన పెట్టుబడులు స్వయం సహాయక సంఘాల సమాఖ్య స్థాయిలో అందించబడతాయి;

iv) SNA/SRLM ద్వారా స్వయం సహాయక సంఘాల సమాఖ్య స్థాయికు ఇది రాయితీగా ఇవ్వబడుతుంది. స్వయం సహాయక సంఘాల సమాఖ్య ఈ మొత్తాన్ని స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణంగా అందిస్తుంది. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఈ మొత్తాన్ని తిరిగి స్వయం సహాయక సంఘాలకు చెల్లించాలి.

5.3.3 **వ్యక్తిగత SHG సభ్యుడికి ఒక వ్యక్తిగత ఆహార శుద్ధీకరణ పరిశ్రమ స్థాపనకు** 35% రుణ అనుసంధాన రాయితీ గరిష్ఠంగా రూ. 10 లక్షలతో మద్దతు.

5.3.4 **స్వయం సహాయక సంఘాల సమాఖ్య స్థాయిలో మూలధన పెట్టుబడి** కొరకు 35% రుణ అనుసంధాన రాయితీ మద్దతు ఇవ్వబడుతుంది. అటువంటి సందర్భాల్లో రాయితీ యొక్క గరిష్ఠ పరిమితి సిఫారసు చేయబడిన విధానంలో ఉంటుంది.

5.3.5 **స్వయం సహాయక బృందాలకు శిక్షణ & చేయూత మద్దతు:** స్వయం సహాయక బృందాలకు మద్దతు కొరకు, రాష్ట్ర గ్రామీణ జీవనోపాధి మిషన్లు (SRLM) ద్వారా పెద్ద సంఖ్యలో శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్లు అందుబాటులో ఉన్నారు. SRLM యొక్క ఈ స్థానిక రిసోర్స్ పర్సన్ లు వ్యవసాయ-ఉత్పత్తిలో నైపుణ్యం కలిగిన వారు అయినందున శిక్షణ, సంస్థల నవీకరణ, DPR తయారీ, చేయూత మద్దతు మొదలైన వాటి కొరకు ఉపయోగించబడతారు.

### 5.3.6 SHGల యొక్క విత్తన మూలధనం కొరకు అర్హతాప్రమాణాలు:

i) ప్రస్తుతం ఆహార శుద్ధీకరణ లో నిమగ్నమైన స్వయం సహాయక బృంద సభ్యులు మాత్రమే అర్హులు;

ii) పని మూలధనం మరియు చిన్న పనిముట్లు కొనుగోలు చేయడం కొరకు మాత్రమే ఈ మొత్తాన్ని ఉపయోగించుకోవడానికి స్వయం సహాయక సంఘ సభ్యుడు కట్టుబడి ఉండాలి మరియు దీనికి సంబంధించి SHG మరియు స్వయం సహాయక సంఘాల సమాఖ్యకు కట్టుబడి ఉంటానని వాగ్దానం చేయాల్సి ఉంటుంది.

iii) విత్తన మూలధనాన్ని అందించడానికి ముందు, స్వయం సహాయక బృంద సమాఖ్య ప్రతి సభ్యుని యొక్క దిగువ పేర్కొన్న ప్రాథమిక వివరాలను సేకరించాలి:

a) శుద్ధీకరణ చేయబడుతున్న ఉత్పత్తి యొక్క వివరాలు;
b) చేపట్టిన ఇతర కార్యకలాపాలు;
c) వార్షిక టర్నోవర్;
d) ముడిపదార్థాల యొక్క మూలం మరియు ఉత్పత్తి మార్కెటింగ్

### 5.3.7 SHGల మూలధన పెట్టుబడి యొక్క రుణ అనుసంధాన రాయితీ కొరకు అర్హతా ప్రమా ణాలు:

i) ప్రాజెక్ట్ ఖర్చులో 10% మరియు పనిమూల ధన మర్జిన్ మనీలో 20% లేదా రాష్ట్ర ప్రభుత్వ రాయితీగా దీనికి సమానమైన రొక్కం SHG ల వద్ద తగినంత మూలధనంగా కలిగి ఉండాలి

ii) ODOP ఉత్పత్తి శుద్ధీకరణ లో కనీసం 3 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి.

## 6.0 సాధారణ మౌళిక సదుపాయాలు కొరకు మద్ధతు

**6.1** FPOs, స్వయం సహాయక సంఘాలు, సహకార సంస్థలు, ఏదైనా ప్రభుత్వ సంస్థ లేదా ప్రైవేటు సంస్థలకు ఉమ్మడి మౌళిక సదుపాయాలకు మద్ధతు ఇవ్వబడుతుంది. ఈ పథకం కింద సృష్టించబడ్డ సాధారణ మౌళిక సదుపాయాల సామర్ధ్యంలో గణనీయమైన భాగం ఇతర సంస్థలు మరియు ప్రజలకు అద్దె ప్రాతిపదికన ఉపయోగించడానికి కూడా లభ్యం కావాలి. ఈ వర్గం కింద ప్రాజెక్ట్ యొక్క అర్హత, పెద్ద మొత్తంలో రైతులకు మరియు పరిశ్రమలకు ప్రయోజనం, సంభావ్య అంతరం (వైబిలిటీ గ్యాప్), వ్యక్తిగత పెట్టుబడి లేకపోవడం, వేల్యూ చైన్ కు క్లిష్టమైనదిగా ఉండటం మొదలైన వాటి ఆధారంగా నిర్ణయించబడుతుంది. 35% రుణ అనుసంధాన రాయితీ లభిస్తుంది. అటువంటి సందర్భాల్లో రాయితీ యొక్క గరిష్ఠ పరిమితి సిఫారసు చేయబడ్డ విధంగా ఉంటుంది.

### 6.2 ఈ పథకం కింద నిధులు సమకూర్చాల్సిన సాధారణ మౌళిక సదుపాయాల రకాలు: దిగువ పేర్కొన్న సాధారణ మౌళిక సదుపాయాలకు ఈ పథకం కింద నిధులు ఇవ్వబడతాయి:

i) వ్యవసాయ ఉత్పత్తి యొక్క పరీక్ష, సార్టింగ్, గ్రేడింగ్, గోదాము మరియు శీతల గిడ్డంగి కొరకు ఫారం గేట్ వద్ద ఆవరణ;

ii) ODOP ఉత్పత్తి యొక్క శుద్ధీకరణ కొరకు సాధారణ శుద్ధీకరణ సదుపాయం;

iii) **ఇంక్యుబేషన్ సెంటర్:** ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఉత్పత్తి విభాగాలను కలిగి ఉండాలి, వాటిని చిన్న సంస్థలు తమ ఉత్పత్తి ల శుద్ధీకరణ కొరకు అద్దెకు తీసుకునే విధంగా ఉండాలి. ఇంక్యుబేషన్ సెంటర్ని శిక్షణ కొరకు పాక్షికంగా ఉపయోగించవచ్చు. దీన్ని వాణిజ్య ప్రాతిపదికన నడపాలి.

## 6.3 FPOలు/స్వయం సహాయక బృందాలు/సహకార సంస్థల ద్వారా ఉమ్మడి మౌళిక సదుపాయాలు మరియు మూలధన పెట్టుబడి కొరకు ప్రతిపాదనలు పంపడానికి సంబంధించిన ప్రక్రియ:

6.3.1 పథకం కింద FPOలు/SHGలు/కో ఆపరేటివ్ ల ద్వారా ఉమ్మడి మౌళిక సదుపాయాలు మరియు మూలధన పెట్టుబడి నిధులను కోరడం కొరకు దిగువ పేర్కొన్న ప్రక్రియను పాటించాలి:

i) మూలధన పెట్టుబడి మరియు ఉమ్మడి మౌళిక సదుపాయాల పథకం కింద సహాయం పొందడం కొరకు, సిఫారసు చేయబడ్డ ఫార్మెట్ ఆధారంగా ఒక DPR ని రూపొందించాలి;

ii) డీపీఆర్ లో ప్రతిపాదన, సవిస్తరమైన ప్రాజెక్టు వ్యయం, ప్రతిపాదిత మానవ శక్తి టర్నోవర్, మార్కెటింగ్ ఛానల్, ముడిపదార్థాల మూలం, అంచనా లాభ నష్టాల ఖాతా, లావాదేవి నివేదిక మొదలైన వాటి యొక్క అవసరమైన వివరాలు ఉండాలి.

iii) డీపీఆర్ ను రాష్ట్ర నోడల్ ఏజెన్సీ (SNA)కు పంపాలి. SLAC ద్వారా ప్రతిపాదన ఆమోదం పొందిన తరువాత, SNA ఈ ప్రతిపాదనను MoFPIకు సిఫారసు చేయాలి. రూ.10 లక్షల కంటే ఎక్కువ రాయితీ కొరకు గ్రూపుకు సాయం కొరకు ఏదైనా ప్రతిపాదన ఆమోదం కొరకు MoFPIకి పంపాలి.

iv) MoFPI ద్వారా ప్రతిపాదన ఆమోదం పొందిన తరువాత, రుణం మంజూరు చేయడం కొరకు ప్రతిపాదన ను ఆర్థిక సంస్థకు ఫార్వర్డ్ చేయాలి;

v) నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత్వ మంత్రిత్వశాఖ యొక్క ఖర్చు మరియు శిక్షణా నిబంధనలకు అనుగుణంగా గ్రూపు సభ్యులకు శిక్షణా సమయం, విభాగ పద్ధతులు ఆధారంగా, శిక్షణ మద్ధతు కొరకు DPR లో ప్రతిపాదన ఉండవచ్చు. శిక్షణ మరియు సామర్థ్యం పెంపుకు పూర్తిగా పథకం కింద నిధులు సమకూర్చబడును.

vi) DPR తయారు చేయడం కొరకు FPOలు/SHGలు/ కో ఆపరేటివ్ లకు ప్రతి అభ్యర్థనకు రూ. 50,000 సాయం అందించబడుతుంది;

vii) బ్యాంకు ద్వారా రుణం మంజూరు చేసిన తరువాత దరఖాస్తుదారుని బ్యాంకు ఖాతాకు రాయితీ బట్వాడా చేయబడుతుంది.

## 7.0 బ్రాండింగ్ మరియు మార్కెటింగ్ మద్ధతు

**7.1** పథకం కింద FPOలు/SHGలు/సహకార సంస్థలు లేదా సూక్ష్మ (మైక్రో) ఆహార శుద్ధీకరణ సంస్థల యొక్క SPVలకు మార్కెటింగ్ మరియు బ్రాండింగ్ మద్ధతు అందించబడుతుంది. ODOP విధానం అనుసరించి, రాష్ట్ర లేదా ప్రాంతీయ స్థాయి లో అటువంటి ఉత్పత్తి కొరకు మాత్రమే మార్కెటింగ్ & బ్రాండింగ్ మద్ధతు అందించబడుతుంది.

## 7.2 మద్ధతు కొరకు అర్హత కలిగిన అంశాలు

i) మార్కెటింగ్ కు సంబంధించిన శిక్షణకు పథకం కింద నిధులు పూర్తిగా సమకూర్చబడతాయి
ii) సాధారణ ప్యాకేజింగ్ లో పాల్గొనడం కొరకు ప్రామాణీకరణ తో సహా ఒక సాధారణ బ్రాండ్ మరియు ప్యాకేజింగ్ ని అభివృద్ధి చేయడం;
iii) జాతీయ మరియు ప్రాంతీయ రిటైల్ గొలుసులు మరియు రాష్ట్ర స్థాయి సంస్థలతో మార్కెటింగ్ భాగస్వామ్యం;

iv) ఉత్పత్తి నాణ్యత అవసరమైన ప్రమాణాలకు అనుగుణంగా ఉండటం కొరకు నాణ్యత నియంత్రణ

**7.3** మార్కెటింగ్ మరియు బ్రాండింగ్ కు మద్ధతులో భాగంగా ఒక ఉమ్మడి బ్రాండ్, ఉమ్మడి ప్యాకేజింగ్ మరియు ఉత్పత్తి ప్రామాణీకరణ అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. సాధారణ బ్రాండింగ్ మరియు ప్యాకేజింగ్ కొరకు తగిన స్థాయి అనేది ఒక ప్రదేశం నుంచి ఒక ప్రాంతానికి మరియు ఉత్పత్తి నుంచి ఉత్పత్తి కు విభిన్నంగా ఉంటుంది. జిల్లా, ప్రాంతీయ లేదా రాష్ట్ర స్థాయిలో ఉండాలా లేదా అనేది సంబంధిత SNA ద్వారా ప్రతి సందర్భంలో నిర్ణయించబడుతుంది. అందువల్ల, మార్కెటింగ్ మరియు బ్రాండింగ్ కు మద్ధతు కొరకు ప్రతిపాదన SNA ద్వారా తయారు చేయాలి. బ్రాండింగ్ మరియు మార్కెటింగ్ కొరకు మద్ధతు మొత్తం ఖర్చులో 50% వరకు పరిమితం చేయబడుతుంది. అటువంటి సందర్భాల్లో రాయితీ యొక్క గరిష్ఠ పరిమితి సిఫారసు చేయబడ్డ విధంగా ఉంటుంది. పథకం కింద చిల్లర దుకాణాలను తెరవడానికి ఎలాంటి మద్ధతు ఇవ్వబడదు.

**7.4** జాతీయ సంస్థాగత విభాగ స్థాయిలో ఉత్పత్తులు ODOP దృష్టి కోసం పైన వివరించిన అదే లైన్లలో బ్రాండింగ్&మార్కెటింగ్ కొరకు మద్ధతును అందించవచ్చు. సాధారణ బ్రాండింగ్ / ప్యాకేజింగ్ మరియు మార్కెటింగ్ కొరకు అటువంటి మద్ధతు జాతీయ స్థాయిలో అందించబడుతుంది. ఆ మద్ధతు కొరకు ప్రతిపాదన ను రాష్ట్రాలు లేదా జాతీయ స్థాయి సంస్థలు లేదా భాగస్వామ్య సంస్థల ద్వారా MoFPIకు పంపాలి.

**7.5 అర్హత ప్రమాణాలు**:

7.5.1 ప్రతిపాదనలు ఈ దిగువ షరతులను నెరవేర్చాలి:-

i) ప్రతిపాదన ODOPకు సంబంధించినది అయి ఉండాలి;
ii) పథకం కింద సహాయం కొరకు అర్హత కలిగిన ఉత్పత్తి యొక్క కనీస టర్నోవర్ రూ. 5 కోట్లు ఉండాలి;
iii) తుది ఉత్పత్తి రిటైల్ ప్యాక్ లో వినియోగదారుడికి విక్రయించబడవలెను.
iv) దరఖాస్తుదారుడు, FPO/SHG/కో ఆపరేటివ్ / ప్రాంతీయ - రాష్ట్ర స్థాయి SPV గా ఉండి, పెద్ద సంఖ్యలో ఉత్పత్తిదారులను ఒక దగ్గరకు తీసుకురావాలి;
v) ఉత్పత్తి మరియు ఉత్పత్తిదారులు పెద్ద స్థాయిలకు తగిన విధముగా ఉండాలి;
vi) ఈ ప్రతిపాదనలో FPO/SHG/కో ఆపరేటివ్‌ల నిర్వహణ మరియు వ్యవస్థాపక సామర్థ్యాన్ని తెలియ చేయాలి.

**7.6 బ్రాండింగ్ & మార్కెటింగ్ కింద సహాయం కొరకు దరఖాస్తు చేసే ప్రక్రియ**

7.6.1 **సవిస్తర ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయడం**:

i) ప్రాజెక్ట్, ఉత్పత్తి, వ్యూహం, నాణ్యత నియంత్రణ, ఉత్పత్తి యొక్క సమగ్రత, సాధారణ ప్యాకేజింగ్ మరియు బ్రాండింగ్, ధరల వ్యూహం, ప్రమోషనల్ వివరాలు, గిడ్డంగి మరియు నిల్వ, మార్కెటింగ్ ఛానల్, అమ్మకాలు పెరగడానికి ప్రణాళికలు మొదలైన వివరాలతో కూడిన DPRని ఈ ప్రతిపాదన కొరకు సిద్ధం చేయాలి.

ii) మార్కెటింగ్ & బ్రాండింగ్ ప్రతిపాదనలు, DPR తయారు చేయడం కొరకు SNA నుంచి రూ.5 లక్షల వరకు మద్ధతు లభ్యం అవుతుంది;

iii) ప్రతిపాదనలో ముడిసరుకు సేకరణ నుండి మార్కెటింగ్, క్లిష్టమైన నియంత్రణ పాయింట్లు, నాణ్యత నియంత్రణ, ప్రచార కార్యకలాపాల పరంగా ఐదు సంవత్సరాల

ప్రణాళిక, పాల్గొనే ఉత్పత్తిదారుల సంఖ్య మరియు టర్నోవర్ పెరగడం వంటి కార్యకలాపాల రేఖా చిత్రము కూడా ఉండాలి.

7.6.2 సహకార సంఘాలు/SHG /FPO /SPV , ప్రముఖ కొనుగోలుదారుడు / లు, (ఉండి ఉంటే) మరియు SNA మధ్య ఉత్పత్తిదారుల మూలధన మరియు సేవా సంబంధిత అవసరాలను వివరించి, మార్కెట్ కొనుగోలుదారులతో వారి సంబంధాలను బలోపేతం చేయడం కొరకు, వారి ఉత్పత్తి సామర్థ్యాలు మరియు నైపుణ్యాలను నవీకరణ చేసుకోవడానికి అనుమతించే ప్రతిపాదిత మెరుగుదలలు కొరకు SNAతో వ్యాపార ప్రణాళికతో కూడిన ఒప్పందం చేసుకోబడి ఉండాలి

## 8.0 సామర్థ్యము పెంపు & పరిశోధన

### 8.1 జాతీయ సంస్థలకు మద్దతు:

**8.1.1** సూక్ష్మ (మైక్రో) ఆహార శుద్ధీకరణ సంస్థలు యొక్క లాంఛనప్రాయీకరణ, సాంకేతిక పరిజ్ఞానం పెంపులో సామర్థ్యం పెంపు మరియు శిక్షణ అనేది ఒక కీలకమైన అంశం. జాతీయ స్థాయిలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ ఫుడ్ టెక్నాలజీ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ అండ్ మేనేజ్మెంట్ (NIFTEM), ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ (IIFPT) సామర్థ్యం పెంపు మరియు పరిశోధనలో కీలక పాత్ర పోషించనున్నాయి. పరిశోధన మరియు సామర్థ్యాని పెంపొందించే దిశగా వారు ఆర్థిక సాయం పొందడానికి అర్హులు. NIFTEM మరియు IIFPTలు రాష్ట్ర స్థాయి సాంకేతిక సంస్థ (SLTI)ల యొక్క భాగస్వామ్యంతో, ఎంపిక చేయబడ్డ సంస్థలు /గ్రూపులు/క్లస్టర్ లకు శిక్షణ మరియు పరిశోధన మద్ధతుని అందిస్తాయి. శిక్షణ మరియు పరిశోధన కోసం మద్ధతునిచ్చే సంస్థలుగా దేశవ్యాప్తంగా సంస్థాగత విభాగ స్థాయిలో ఉన్న జాతీయ స్థాయి ఉత్పత్తి నిర్దిష్ట సంస్థలు అయిన ICAR, CSIR లేదా DFRL మరియు CFTRI వంటి ప్రసిద్ధి చెందిన సంస్థలు భాగస్వామిగా ఉంటాయి.

**8.1.2** NIFTEM మరియు IIFPT లు దిగువ పేర్కొన్న కార్యకలాపాలను నిర్వహిస్తాయి:

i) MoFPI, రాష్ట్ర మరియు జిల్లా అధికారులకు సామర్థ్యం పెంపు మరియు శిక్షణ
ii) పాఠ్యాంశాలు మరియు శిక్షణా విభాగ పద్ధతులను అభివృద్ధి చేయడం, సూక్ష్మ (మైక్రో) సంస్థలు మరియు గ్రూపులకు తదుపరి శిక్షణల కొరకు రాష్ట్ర స్థాయి సాంకేతిక సంస్థలతో భాగస్వామ్యం నెరపడం;
iii) శిక్షకులకు శిక్షణ;
iv) శిక్షణ కొరకు ఆన్ లైన్ విభాగ పద్ధతులను అభివృద్ధి చేయడం;
v) సూక్ష్మ (మైక్రో) సంస్థల యొక్క సాధారణ ఉత్పత్తుల కొరకు వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక (DPR) తయారు చేయడం;
vi) విలక్షణ సూక్ష్మ (మైక్రో) సంస్థల యొక్క విలక్షణమైన స్థాయిని పెంచడానికి సాంకేతికత / నవీకరణ కొరకు యంత్రాల అభివృద్ధి;
vii) పై కార్యకలాపాల కొరకు ఇతర పరిశోధన మరియు శిక్షణ సంస్థలతో భాగస్వామ్యం;
viii) పథకం ఆవశ్యకతలను అందించడం కొరకు రాష్ట్ర స్థాయి సాంకేతిక సంస్థలను బలోపేతం చేయడం

**8.1.3** NIFTEM మరియు IIFPT ఈ పథకం కోసం తమ సంస్థలో సూచించిన విధంగా కూర్పుతో PMU ని ఏర్పాటు చేస్తాయి. ఈ PMU ల కోసం, వారు సిబ్బందిని నిమగ్నం చేస్తారు. ఈ PMU ల

యొక్క పూర్తి ఖర్చును భరించడానికి ఈ పథకం కింద రాయితీ NIFTEM మరియు IIFPTకి అందించబడుతుంది.

**8.1.4** NIFTEM మరియు IIFPT ప్రాజెక్ట్ అమలు ప్రణాళిక (PIP) ను సిద్ధం చేసి, బడ్జెట్‌తో పాటు MoFPI కి సమర్పించాలని ప్రతిపాదించబడింది. IMEC కమిటీ MoFPI వద్ద సామర్థ్యము పెంపు & పరిశోధన కోసం PIP లను పరిశీలించి, ఆమోదిస్తుంది. MoFPI ఈ పథకం కింద PIP లలో ఆమోదించబడిన కార్యకలాపాల కోసం NIFTEM మరియు IIFPT కు నిధులు అందిస్తుంది.

## 8.2 రాష్ట్ర స్థాయి సాంకేతిక సంస్థలకు మద్దతు

**8.2.1** ఈ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయి సాంకేతిక సంస్థను నామినేట్ చేయాలి. వారి కార్యకలాపాల్లో ఇవి ఉంటాయి:

i) రాష్ట్ర స్థాయి సాంకేతిక సంస్థ కొరకు PIP సిద్ధం చేయడం
ii) సామర్థ్యాల నిర్మాణం మరియు పరిశోధనకు సంబంధించి SNA ద్వారా తయారు చేయబడ్డ PIPకు ఇన్ పుట్ లను అందించడం;
iii) రాష్ట్ర మరియు జిల్లా అధికారులకు సామర్థ్యం పెంపొందించడం మరియు శిక్షణ ఇవ్వడం;
iv) జిల్లా రిసోర్స్ పర్సన్స్ కొరకు శిక్షణ నిర్వహించడం
v) SNA లు తయారుచేస్తున్న బ్రాండింగ్ మరియు మార్కెటింగ్ ప్రణాళికల కోసం ఇన్పుట్లను అందించండి;
vi) సూక్ష్మ (మైక్రో) సంస్థలకు జిల్లా రిసోర్స్ పర్సన్లు అందించే చేయూత మద్ధతు, DPRల తయారీ మొదలైనవాటి కోసం మార్గదర్శక సహకారాన్ని అందించడం,

**8.2.2** ఎంపిక చేయబడిన రాష్ట్ర స్థాయి సాంకేతిక సంస్థ NIFTEM మరియు IIFPT లను సంప్రదించి PIP మరియు ప్రతిపాదిత కార్యకలాపాల కోసం వార్షిక శిక్షణ క్యాలెండర్ సిద్ధం చేయాలి. రాష్ట్ర స్థాయి ఆమోద కమిటీ నుండి అనుమతి పొందిన తరువాత MoFPI కి పంపించాలి.

**8.2.3** **రాష్ట్రస్థాయి సాంకేతిక సంస్థ ఎంపికకు ప్రమాణాలు:** రాష్ట్ర స్థాయి సాంకేతిక సంస్థ ఆహార శుద్ధీకరణ సాంకేతికతలో నిమగ్నమైన ప్రస్తుత సంస్థగా ఉండాలి. ఈ ఇనిస్టిట్యూట్ ఇలా ఉండవచ్చు:

i) రాష్ట్ర అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం లేదా ఏదైనా ఇతర విశ్వవిద్యాలయం కింద ఒక కళాశాల / సంస్థ;

ii) ఒక రాష్ట్ర యాజమాన్యంలోని ఆహార శుద్ధీకరణ సాంకేతిక పరిశోధన సంస్థ;

iii) CSIR కింద ఉన్న సంస్థలు లేదా ఆహార శుద్ధీకరణ పై దృష్టి సారించే ఏదైనా భారత ప్రభుత్వ సంస్థ;

iv) ఇది ఒక కళాశాల అయితే, అది ఆహార శుద్ధీకరణ సాంకేతికతలో అండర్ గ్రాడ్యుయేట్/పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు మరియు అవసరమైన అధ్యాపకులు ఉండాలి;

v) సంస్థకు అవసరమైన పరీక్ష మరియు శుద్ధీకరణ యంత్రాలతో పూర్తి స్థాయి ప్రయోగశాల ఉండాలి.

vi) సంస్థలో పరిశోధనా పని, ఉత్పత్తి అభివృద్ధిని చేపట్టే అధ్యాపకులు మరియు ఆహార శుద్ధీకరణ కొరకు యంత్రాలను కలిగి ఉండాలి, మరీ ముఖ్యంగా MSMEల కొరకు ఉండాలి ;

vii) ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేయాలి.

viii) ఈ పథకంపై ప్రత్యేకంగా దృష్టి సారించే కనీసం ఇద్దరు అధ్యాపక సభ్యులతో కూడిన నోడల్ అధికారి మరియు ఒక ప్రత్యేక బృందాన్ని నియమించడానికి సంస్థ సంకల్పించాలి.

ix) పథకం కింద లబ్ధిదారులకు శిక్షణ పొందడానికి సంస్థ వద్ద తగినంత అంతర్నిర్మిత స్థలం ఉండాలి.

x) రాష్ట్రం కొరకు ODOP కింద కొన్ని ఉత్పత్తులను శుద్ధీకరణ చేయడం కొరకు సంస్థ కు నమూనా ప్లాంట్ లు ఉండాలి.

## 8.3 వ్యక్తులు/గ్రూపులకు శిక్షణ మద్ధతు

**8.3.1** మూలధన పెట్టుబడి కొరకు మద్ధతు అందించబడే వ్యక్తిగత సంస్థ లు మరియు గ్రూపులకు శిక్షణ మద్ధతు అందించబడుతుంది. దీనికి అదనంగా ODOP ఉత్పత్తులను శుద్ధీకరణ చేసే జిల్లాల్లోని ఇప్పటికే ఉన్న ఇతర సంస్థలు మరియు గ్రూపులకు కూడా శిక్షణ మద్ధతు అందించబడుతుంది. మార్కెటింగ్ & బ్రాండింగ్ పథకం కింద మద్ధతు ఇవ్వబడే గ్రూపులకు కూడా శిక్షణ మద్ధతు అందించబడుతుంది.

**8.3.2** నైపుణ్యం అభివృద్ధి మరియు వ్యవస్థాపకత్వ మంత్రిత్వశాఖ (MSDE)లు శిక్షణ ల కొరకు ప్రతీ గంటకు రేటును నిర్ణయించాయి. అదే బెంచ్ మార్క్ రేటును పథకం కోసం వినియోగించనున్నారు. శిక్షణ యొక్క రకం మరియు నిర్ణీత శిక్షణ గంటల నిబంధనలను పాటించాలి.

**8.3.3** పథకం కింద సామర్థ్యం పెంపొందించడానికి దృష్టిసారించవలసిన ప్రాంతాలు క్రిందివి:

i) వ్యవస్థాపకత అభివృద్ధి, సంస్థ కార్యకలాపాల యొక్క ముఖ్యమైన విధులు, మార్కెటింగ్, బుక్ కీపింగ్, నమోదు, ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రమాణాలు, ఉద్యోగ్ ఆధార్, జిఎస్‌టి నమోదు, సాధారణ పరిశుభ్రత మొదలైనవి;

ii) ODOP ఉత్పత్తి లేదా సంస్థ ఉత్పత్తి చేసిన ఉత్పత్తి కోసం రూపొందించిన శిక్షణ అవసరమైన యంత్రాల కార్యకలాపాలు, పరిశుభ్రత సమస్యలు, ప్యాకేజింగ్, నిల్వ, సేకరణ, కొత్త ఉత్పత్తుల అభివృద్ధి మొదలైనవి;

### 8.3.4 శిక్షణ విధానం

i) అన్ని సంస్థలకు వర్తించే సాధారణ శిక్షణ కొరకు ఆన్ లైన్ విభాగ పద్ధతులను ఉపయోగించబడతాయి;
ii) RSETI భౌతిక మౌళిక సదుపాయాలను సాధ్యమైనంత మేరకు ఉపయోగించి ODOP కొరకు జిల్లాలకు ఉత్పత్తి నిర్దిష్ట శిక్షణ అందించబడుతుంది;
iii) జిల్లాలో దృశ్య శ్రావణ మద్ధతు ఉపయోగించి ప్రతివారం చిన్న విభాగ పద్ధతులతో శిక్షణ నిర్వహించాలి, తద్వారా ప్రస్తుతం ఉన్న వ్యాపార కార్యకలాపాలకు అంతరాయం తక్కువగా ఉంటుంది.
iv) శిక్షణలో ఒక ముఖ్యమైన అంశం ఏమిటంటే, సంస్థలు కొనుగోలు చేసే యంత్రాలపై పనిచేయడం మరియు పరిశుభ్రత, ప్యాకేజింగ్ పై శిక్షణ. అందువల్ల, జిల్లా లోపల లేదా వెలుపల ఉన్న సంస్థల్లో అటువంటి లబ్ధిదారుల శిక్షణ కొరకు ఒక నిర్దిష్ట విభాగపరిచయం చేయబడుతుంది.

**8.3.5** **చేయూత మద్ధతు:** సూక్ష్మ (మైక్రో) ఆహార శుద్ధీకరణ సంస్థలకు చేయూత మద్ధతు అందించడం కొరకు జిల్లా / ప్రాంతీయ స్థాయి లో రిసోర్స్ పర్సన్స్ (RP) ని నిమగ్నం


చేయడానికి ఈ పథకం అవకాశం కల్పిస్తుంది. ఈ RPలు దిగువ పేర్కొన్న విధులను నిర్వహిస్తారు:

i) DPRs తయారీ, బ్యాంకు రుణం పొందడం, శిక్షణ పొందడం, సంస్థ నవీకరణ చేయడం, అవసరమైన నియంత్రణ ఆమోదాలు పొందడం, పరిశుభ్రత మొదలైన వాటిలో సూక్ష్మ (మైక్రో) సంస్థలకు చేయూత.
ii) PIPలు, ODOP, గ్రూపుల యొక్క అధ్యయనం మరియు క్లస్టర్ అధ్యయనాల కొరకు
iii) ఇన్ పుట్ లు అందించడం;
iv) వ్యక్తిగత సూక్ష్మ (మైక్రో) సంస్థలు, సమూహాలు, ఉమ్మడి సౌకర్యాలకు సబ్సిడీలు మరియు విత్తన పెట్టుబడి కోసం దరఖాస్తులను గుర్తించడం మరియు సులభతరం చేయడం;

## 9.0 సంస్థాగత నిర్మాణం

**9.1** ఈ పథకం కోసం అన్ని పరిపాలనా స్థాయిల్లో పటిష్ఠమైన సంస్థాగత నిర్మాణం ఏర్పాటు చేయనున్నారు. ఈ పథకం అమలు మరియు పురోగతిని పర్యవేక్షించడానికి జాతీయ, రాష్ట్ర మరియు జిల్లా స్థాయిల్లో (విధాన మార్గదర్శకం కొరకు) కమిటీలు ఉంటాయి. ఈ కమిటీలు జాతీయ కార్యక్రమ విభాగం యొక్క పనితీరును MoFPI మరియు రాష్ట్ర నోడల్ ఏజెన్సీలు పర్యవేక్షిస్తాయి. వీటికి అదనంగా MoFPI మరియు రాష్ట్ర నోడల్ ఏజెన్సీల్లో జాతీయ కార్యక్రమ విభాగంకు మద్ధతు ఇవ్వడానికి పూర్తి సమయ ప్రాతిపదికన నిమగ్నమైన కన్సల్టెంట్ లు మరియు నిపుణులతో కూడిన PMUలు ఏర్పాటు చేయబడతాయి. సంస్థాగత నిర్మాణం దిగువ చిత్రంలో వివరించబడింది మరియు దిగువ విభాగంలో వివరించబడింది:

**చిత్రం 1: సంస్థాగత నిర్మాణం**



## 9.2 జాతీయ స్థాయి నిర్మాణాలు

### 9.2.1 ఇంటర్ మినిస్టీరియల్ ఎంపవర్డ్ కమిటీ:

9.2.1.1జాతీయ స్థాయిలో, దిగువ కూర్పుతో ఆహార శుద్ధీకరణ పరిశ్రమల మంత్రి అధ్యక్షతన ఒక ఇంటర్ మినిస్టీరియల్ ఎంపవర్డ్ కమిటీ (IMEC) ఉంటుంది.

**పట్టిక 1: IMEC యొక్క కూర్పు**

| | కూర్పు | హోదా |
|---|---|---|
| 1. | ఆహార శుద్ధీకరణ పరిశ్రమల యొక్క గౌరవ మంత్రి | ఛైర్మన్ |
| 2. | ఆహార శుద్ధీకరణ పరిశ్రమల యొక్క గౌరవ మంత్రి (రాష్ట్ర) | వైస్ ఛైర్మన్ |
| 3. | కార్యదర్శి, ఆహార శుద్ధీకరణ పరిశ్రమల మంత్రిత్వ శాఖ, GOI | సభ్యుడు |
| 4. | కార్యదర్శి, వ్యవసాయ శాఖ, సహకారం & రైతు సంక్షేమం, GOI | సభ్యుడు |
| 5. | కార్యదర్శి, పశుసంరక్షణ మరియు డైరీయింగ్ విభాగం, GOI | సభ్యుడు |
| 6. | కార్యదర్శి, వ్యవసాయ పరిశోధన మరియు విద్యా విభాగం, GOI | సభ్యుడు |
| 7. | కార్యదర్శి, మత్స్య శాఖ, GOI | సభ్యుడు |
| 8. | కార్యదర్శి, పట్టణాభివృద్ధి మరియు గృహనిర్మాణ శాఖ,GOI | సభ్యుడు |
| 9. | కార్యదర్శి, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ, GOI | సభ్యుడు |
| 10. | కార్యదర్శి, నైపుణ్య అభివృద్ధి మరియు వ్యవస్థాపకత్వ మంత్రిత్వశాఖ, GOI | సభ్యుడు |
| 11. | కార్యదర్శి, MSME మంత్రిత్వశాఖ, GoI | సభ్యుడు |
| 12. | ఛైర్మన్, FSSAI | సభ్యుడు |
| 13. | ఛైర్మన్ NSDC | సభ్యుడు |
| 14. | నాబార్డ్ ప్రతినిధి | సభ్యుడు |
| 15. | AS&FA, ఆహార శుద్ధీకరణ పరిశ్రమల మంత్రిత్వ శాఖ | సభ్యుడు |
| 16. | నీతి ఆయోగ్ ప్రతినిధి | సభ్యుడు |
| 17. | మిషన్ డైరెక్టర్, (అదనపు/ జాయింట్ సెక్రటరీ మరియు ఆపైన హోదా కలిగిన అధికారి), ఆహార శుద్ధీకరణ పరిశ్రమల మంత్రిత్వ శాఖ. | సభ్య కార్యదర్శి |

9.2.1.2. MOFPI ఏదైనా ఇతర సభ్యుడిని IMEC, PEC మరియు సామర్థ్యం పెంపు & పరిశోధన కమిటీకు ఎంపిక చేయవచ్చు. IMEC త్రైమాసికంలో కనీసం ఒక్కసారైనా కలుస్తుంది మరియు మొత్తం దిశ, మార్గదర్శకత్వం ఇచ్చే విధాన రూపకల్పన సంస్థగా ఉంటూ, పథకం అమలు, దాని పురోగతిని మరియు పనితీరు పర్యవేక్షించి, సమీక్షిస్తుంది.

9.2.1.3 IMEC యొక్క విధులు:

i) **దిగువ వాటిని ఆమోదించడం:**

a) పథకం మార్గదర్శకాలు;
b) SLAC నుండి తగిన ఆమోదం పొందిన తరువాత రాష్ట్రాలు సమర్పించే PIP లు;
c) నిపుణుల సంస్థల యొక్క ఎంపిక;
d) రూ.10 లక్షల కంటే ఎక్కువ ప్రాజెక్ట్ ఖర్చుతో ఉన్న అన్ని ప్రతిపాదనలకు ఆమోదం;
e) సామర్థ్యం పెంపు మరియు పరిశోధన కోసం PIP;

ii) **దిగువ వాటిని సమీక్షించండి:**

a) PIP అమలు;
b) వివిధ అధ్యయనాలు;
c) MoFPI మరియు రాష్ట్ర ఏజెన్సీల యొక్క సామర్థ్యం పెంపు కార్యకలాపాలు;
d) సంస్థలు మరియు సమూహాలకు అందించిన నైపుణ్యాలు మరియు EDP పై శిక్షణ కమిటీ అభిప్రాయం ప్రకారం సకాలంలో శిక్షణల సమీక్ష
e) ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేయడం కొరకు చేపట్టబడే కార్యకలాపాలు;
f) నోడల్ బ్యాంకులతో సూక్ష్మ (మైక్రో) సంస్థలు మరియు గ్రూపులకు సకాలంలో సబ్సిడీ బట్వాడా.

iii) **పైన పేర్కొన్న ఆమోదం మరియు సమీక్షా కార్యకలాపాలతోపాటుగా, IMEC దిగువ కార్యకలాపాలను కూడా చేపడుతుంది.**

a) త్రైమాసిక లక్ష్యాలను సమీక్షించడం మరియు నిర్ణయించడం;
b) అంతర్-మంత్రిత్వ సహకారం మరియు కలయికను పర్యవేక్షించడం;
c) మొత్తం పథకం పురోగతిని పర్యవేక్షించడం;
d) రాష్ట్రాల పనితీరును పర్యవేక్షించడం;
e) పథకం అమలుకు సంబంధించిన ఏదైనా ఇతర విషయాలు.

**9.2.2 ప్రాజెక్ట్ ఉన్నత స్థాయి కమిటీ( PEC) :**

9.2.2.1దిగువ పేర్కొన్న కూర్పుతో పథకం యొక్క సాధారణ పర్యవేక్షణ మరియు అమలు కొరకు ఆహార శుద్ధీకరణ పరిశ్రమల మంత్రిత్వ శాఖలో కార్యకలాప స్థాయి లో ప్రాజెక్ట్ ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేయబడుతుంది.

**పట్టిక 2: PEC యొక్క కూర్పు**

| | | |
|---|---|---|
| (i) | అదనపు కార్యదర్శి, MOFPI. | చైర్ పర్సన్ |

| | | |
|---|---|---|
| (ii) | అదనపు/జాయింట్ సెక్రటరీలు - వాణిజ్య, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, పశుసంరక్షణ మరియు డైరీయింగ్, మత్స్య, MSME, MSDE, పట్టణాభివృద్ధి మరియు గృహనిర్మాణ మంత్రిత్వ శాఖ / విభాగం మరియు NITI AYOG | సభ్యులు |
| (iii) | AS&FA, ఆహార శుద్ధీకరణ పరిశ్రమల మంత్రిత్వ శాఖ | సభ్యుడు |
| (iv) | APEDA, MPEDA, NIFTEM, IIFPT, CFTRI, జాతీయ ఉద్యానవన శాఖ (NHB), FSSAI, NABARD | సభ్యులు |
| (v) | ఆహార శుద్ధీకరణ, బ్యాంకింగ్/ఫైనాన్స్ మరియు మార్కెటింగ్ లో నిపుణులు | సభ్యులు |
| (vi) | భాగస్వామ్య సంస్థల యొక్క ప్రతినిధులు TRIFED, NCDC, NSCFDC మరియు SFAC | సభ్యులు |

9.2.2.2 ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రతి నెలా ఒక్కసారి సమావేశం అవుతుంది మరియు దిగువ పేర్కొన్న విధులుంటాయి:

i) **దిగువ వాటిని ఆమోదించడం:**

a) ఆమోదం కోసం IMEC కి సమర్పించిన అన్ని ప్రతిపాదనల పరిశీలన - రాష్ట్రాల, జాతీయ సంస్థల, రాష్ట్ర స్థాయి సాంకేతిక సంస్థల PIPs మరియు రాష్ట్రాలు ప్రతిపాదించిన రూ .10 లక్షలకు మించి ప్రాజెక్టులు;
b) NPMU ఏర్పాటు చేయడం
c) భారత ప్రభుత్వం ద్వారా పథకం క్రింద, ఖర్చు చేయాల్సిన వస్తువులు మరియు 100% కేంద్ర వాటా ఉన్న వారికి రూ. 10 లక్షల పరిమితి వరకు ప్రాజెక్ట్ లను ఆమోదించడం;

d) వ్యక్తిగత లబ్ధిదారులకు GoI వాటాగా 60% సరిపోలే రాయితీ విడుదల చేయడం;
e) IEC ప్రతిపాదనలు
f) MIS సంబంధిత నిర్ణయాలు;

ii) **కింది వాటి సమీక్ష:**

a) నోడల్ బ్యాంకులు ద్వారా సూక్ష్మ (మైక్రో) సంస్థలు మరియు గ్రూపుల కొరకు సకాలంలో సబ్సిడీ బట్వాడా చేయడం మరియు అవసరం అయితే IMECను సంప్రదించడం;

iii) **పైన పేర్కొన్న ఆమోదం మరియు సమీక్షా కార్యకలాపాలతోపాటుగా, PEC దిగువ పేర్కొన్న కార్యకలాపాలను చేపడుతుంది**:

a) IMEC చేత నిర్ధారించబడిన వార్షిక లక్ష్యాలకు అనుగుణంగా పథకం కోసం నెలవారీ లక్ష్యాలను నిర్ణయించడం
b) పోర్టల్ ద్వారా మరియు సమర్థవంతమైన డ్యాష్ బోర్డ్ పర్యవేక్షణ ద్వారా పథకం యొక్క పురోగతిని పర్యవేక్షణ చేయడం;
c) మంత్రిత్వ శాఖల మధ్య సహకారం.

**9.2.3 సామర్థ్యం పెంపు మరియు పరిశోధనపై కమిటీ:**

9.2.3.1శిక్షణ, పరిశోధన అంశాలను పర్యవేక్షించడానికి జాతీయ స్థాయిలో సామర్థ్య రూపకల్పన, పరిశోధన కమిటీ ఉంటుంది. ఈ కమిటీకి ప్రముఖ పరిశ్రమ నిపుణుడు అధ్యక్షత వహిస్తారు. కమిటీ సభ్యులు ఈ క్రింది విధంగా ఉంటారు:

**పట్టిక 3-MoFPI వద్దశిక్షణ కమిటీ యొక్క కూర్పు**

| | | |
|---|---|---|
| (i) | పరిశ్రమ నిపుణుడు | చైర్ పర్సన్ |
| (ii) | ఉప కులపతి, NIFTEM/ ఉన్నత అధికారి, IIFPT | సభ్యుడు |
| (iii) | నైపుణ్య శిక్షణతో వ్యవహరించే ఉమ్మడి కార్యదర్శి, MOFPI | సభ్యుడు |
| (iv) | ఉమ్మడి కార్యదర్శి, MSDE | సభ్యుడు |
| (v) | ఆహార రంగ నైపుణ్య మండలి ప్రతినిధి | సభ్యుడు |
| (vi) | CFTRI/DFRL/ సంబంధిత ICAR సంస్థల ప్రతినిధులు. | సభ్యుడు |
| (vii) | గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ప్రతినిధి | సభ్యుడు |
| (viii) | బ్యాంకింగ్/ఫైనాన్స్ లో నిపుణులు మరియు ప్రోగ్రామ్ డైరెక్టర్, MoFPIద్వారా నామినేట్ చేయబడ్డ మార్కెటింగ్/బ్రాండింగ్ నిపుణులు. | సభ్యులు |

9.2.3.2 సామర్థ్య రూపకల్పన & పరిశోధన కమిటీ ఈ క్రింది విధులను కలిగి ఉంటుంది:

**1. దిగువ వాటిని ఆమోదించడం:**

i) పథకం కింద సామర్థ్య పెంపు & పరిశోధన కార్యకలాపాలను నిర్వహించడం కొరకు మార్గదర్శకత్వం.
ii) PEC / IMEC నుండి తదుపరి ఆర్థిక ఆమోదాల కోసం MoFPI, రాష్ట్ర మరియు జిల్లా ఏజెన్సీలు యొక్క సామర్థ్య నిర్మాణ కార్యకలాపాల ప్రతిపాదనలు
iii) సంస్థలు మరియు గ్రూపుల కొరకు జాతీయ, రాష్ట్ర ఏజెన్సీలు ఇచ్చే శిక్షణ కొరకు క్యాలెండర్ లు మరియు పాఠ్య ప్రణాళిక
iv) సంస్థల కొరకు DPRలు, చేయూత మద్దతు కొరకు పాఠ్యాంశాలు మరియు FUPల కొరకు విభాగ పద్ధతులు.

**2. కింది వాటి సమీక్ష:**

i) జాతీయ, రాష్ట్ర ఏజెన్సీలు మరియు జిల్లా రిసోర్స్ పర్సన్ల ద్వారా ఆమోదించబడ్డ శిక్షణ క్యాలెండర్లకు అనుగుణంగా శిక్షణ ల అందుబాటు.

9.2.4 **జాతీయ కార్యాచరణ నిర్వాహక సంస్థ (NPMU)**:

కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియమించబడ్డ నిపుణులతో కూడిన PMU జాతీయ స్థాయిలో ఉంటుంది. పైన పేర్కొన్న అన్ని విధులను నిర్వహించడం కొరకు PMU, MOFPI యొక్క ప్రోగ్రామ్ విభాగమునకు అన్ని రకాల మద్దతు ను అందిస్తుంది. NPMU యొక్క నిర్దిష్ట విధుల్లో దిగువ పేర్కొన్నవి చేర్చబడతాయి:

i) అధ్యయనాలు మరియు PIPలను సకాలంలో పూర్తి చేయడం కొరకు అవసరమైన టెంప్లెట్ లను సిద్ధం చేయడం, రాష్ట్ర PMUలు మరియు SNAలను క్షుణ్ణంగా సమన్వయం చేయడం, పర్యవేక్షించి మార్గదర్శకం చేయడం;
ii) MOFPI, రాష్ట్ర మరియు జిల్లా ఏజెన్సీల సామర్థ్యాలను పెంపొందించే ప్రతిపాదనలను శిక్షణ కమిటీ మరియు PEC యొక్క తగిన ఆమోదాల కొరకు ఉంచడం;

iii) జాతీయ పోర్టల్ అభివృద్ధి మరియు సకాలంలో MIS సమాచారం పోర్టల్ కు అందేలా చూడటం;
iv) శిక్షణ కమిటీ ద్వారా తదుపరి సమీక్ష కొరకు జాతీయ, రాష్ట్ర ఏజెన్సీలు మరియు జిల్లా రిసోర్స్ పర్సన్ ల ద్వార ఆమోదించబడ్డ శిక్షణ క్యాలెండర్ లకు అనుగుణంగా శిక్షణ ల అందుబాటు.
v) జాతీయ మరియు రాష్ట్ర స్థాయి సాంకేతిక సంస్థలను బలోపేతం చేయడం;
vi) జాతీయ పోర్టల్ ద్వారా సంస్థలకు సబ్సిడీలను సకాలంలో బట్వాడా చేయడం;
vii) MOFPIకు రాష్ట్రాలు మరియు ఇతర ఏజెన్సీలు సమర్పించిన DPR ల యొక్క అంచనా ఆమోదం;
viii) సమూహాలకు విత్తన మూలధన మద్ధతు సకాలంలో అందించడం;
ix) SNA నుండి బ్రాండింగ్ మరియు మార్కెటింగ్ ప్రణాళికలు సకాలంలో సమర్పణ
x) సకాలంలో SPMUలు, జిల్లా రిసోర్స్ పర్సన్ల ఏర్పాటు.

9.2.5 **నోడల్ బ్యాంక్:**

బ్యాంకుల నుండి సూక్ష్మ (మైక్రో) సంస్థలకు రాయితీలు సజావుగా ప్రవహించేందుకు, సులభతరం చేయడానికి, నోడల్ బ్యాంకును MoFPI ఎంపిక చేస్తుంది. నోడల్ బ్యాంకు యొక్క విధుల్లో దిగువ పేర్కొన్నవి చేర్చబడతాయి:

i) దరఖాస్తు ల యొక్క లక్ష్య ఆధారిత ఆమోదాల కోసం బ్యాంకులతో పర్యవేక్షణ మరియు అనుసంధానం, వ్యక్తిగత సూక్ష్మ (మైక్రో) సంస్థలు మరియు సమూహాలకు సబ్సిడీలను సకాలంలో బట్వాడా చేయడం;
ii) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రుణబ్యాంకు శాఖలో లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలకు సబ్సిడీ బదిలీ.

## 9.3 రాష్ట్ర స్థాయి నిర్మాణాలు

9.3.1 రాష్ట్ర స్థాయిలో, రాష్ట్ర స్థాయి ఆమోద కమిటీ ఈ పథకం యొక్క అమలును పర్యవేక్షిస్తుంది మరియు ఈ పథకం క్రింద ఎంపిక అయి, ఒక రాష్ట్ర PMU ద్వారా మద్ధతు ఇవ్వబడిన రాష్ట్ర నోడల్ ఏజెన్సీ ద్వారా నిర్వహించబడుతుంది. వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

### 9.3.2 రాష్ట్ర స్థాయి ఆమోద కమిటీ:

9.3.2.1 రాష్ట్ర స్థాయి ఆమోద కమిటీకి ప్రధాన కార్యదర్శి లేదా అతని ప్రతినిధి అధ్యక్షత వహిస్తారు మరియు ఈ దిగువ కూర్పు ఉంటుంది:

**పట్టిక 4: SLAC కూర్పు**

| | | |
|---|---|---|
| (i) | ప్రధాన కార్యదర్శి | చైర్ పర్సన్ |
| (ii) | ఆర్థిక కార్యదర్శి | సభ్యుడు |

| | | |
|---|---|---|
| (iii) | ACS/ప్రిన్సిపల్ సెక్రటరీ/ ఆహారశుద్ధీకరణ కార్యదర్శి / వ్యవసాయం, పరిశ్రమలు, MSME, మత్స్య, పశుపోషణ, నైపుణ్యాభివృద్ధి విభాగాల సెక్రటరీలు | సభ్యులు |
| (iv) | మిషన్ డైరెక్టర్, SRLM | సభ్యుడు |
| (v) | రాష్ట్ర స్థాయి సాంకేతిక సంస్థ ప్రతినిధి | సభ్యుడు |
| (vi) | కీలక రాష్ట్ర సాంకేతిక సంస్థలు నుంచి ప్రతినిధులు | సభ్యులు |
| (vii) | NABARD, NSDC, SLBC, NCDC ప్రతినిధులు | సభ్యుడు |
| (viii) | రాష్ట్ర ప్రభుత్వం చే ఎంపిక చేయబడిన బ్యాంకింగ్/ఫైనాన్స్ మరియు మార్కెటింగ్/బ్రాండింగ్ లో నిపుణులు. | సభ్యుడు |
| (ix) | రాష్ట్ర నోడల్ అధికారి | సభ్యుడు కార్యదర్శి |

9.3.2.2 రాష్ట్ర ప్రభుత్వం ఎవరైనా ఇతర సభ్యుడిని SLAC లేదా DLCకు నామినేట్ చేయవచ్చు.

9.3.2.3 దిగువ వాటిని ఆమోదించడానికి రాష్ట్ర స్థాయి ఆమోద కమిటీ బాధ్యత వహిస్తుంది:

i) సర్వేలు/అధ్యయనాలు;
ii) SNA ద్వారా సమ్పరించ బడిన PIP;
iii) రాష్ట్ర మరియు జిల్లా అధికారుల యొక్క సామర్థ్యాలను పెంపొందించే కార్యకలాపాలు;
iv) రాష్ట్ర స్థాయి సంస్థలు, ఏజెన్సీలకు శిక్షణ మరియు నైపుణ్య అభివృద్ధి క్యాలెండర్లు,
v) రాష్ట్ర సంస్థలను బలోపేతం చేయడం;
vi) MOFPIకి సిఫారసు చేయడం కొరకు గ్రూపుల యొక్క సబ్సిడీ ప్రతిపాదనలు;
vii) సాధారణ సౌకర్యాలు, సమూహాలు మరియు మార్కెటింగ్ & బ్రాండింగ్ కొరకు ప్రతిపాదనలు;
viii) సమూహాలకు విత్తన మూలధనం;
ix) PIPలో చేర్చబడ్డ వివిధ కార్యకలాపాలపై రూ. 10 లక్షల వరకు ప్రాజెక్ట్ ఖర్చును మంజూరు చేసే అధికారం SLACకి ఉంటుంది;

9.3.2.4 పైన పేర్కొన్న అనుమతులతోపాటుగా, SLAC దిగువ పేర్కొన్న కార్యకలాపాలను కూడా చేపడుతుంది.

i) మొత్తం పథకం లక్ష్యాలకు అనుగుణంగా పథకం కోసం నెలవారీ లక్ష్యాలను నిర్దేశించడం.
ii) పోర్టల్ ద్వారా పథకం యొక్క పురోగతిని పర్యవేక్షించడం.
iii) ఇతర సంబంధిత సంస్థలతో సమన్వయం నెరపడం
iv) పథకం కింద నిధులు సమకూర్చే సంస్థలు/CFC ని తనిఖీ చేసేవిధంగా చూడాలి.

9.3.3 **రాష్ట్ర నోడల్ విభాగం:** ప్రతి రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం అమలును పర్యవేక్షించడానికి

ప్రభుత్వ స్థాయిలో ఒక నోడల్ విభాగమును, రాష్ట్ర నోడల్ అధికారిని నియమించాలి. సూక్ష్మ (మైక్రో) & క్లస్టర్ స్థాయిల్లో ఆహార శుద్ధీకరణ రంగంలో నిమగ్నమైన రాష్ట్రంలోని వివిధ విభాగాల యొక్క సాపేక్ష బలం మరియు అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని నోడల్ విభాగము యొక్క ఎంపిక చేపట్టాలి. రాష్ట్ర నోడల్ అధికారి హోదా కలిగిన కార్యదర్శి లేదా డైరెక్టర్/HOD అయి

ఉండాలి. సంభావ్య నోడల్ విభాగాలు, వ్యవసాయ లేదా హార్టికల్చర్ విభాగం, ఆహార శుద్ధీకరణ విభాగం, పరిశ్రమల విభాగం, MSME విభాగం లేదా గ్రామీణాభివృద్ధి విభాగం కావొచ్చు.

9.3.4 **రాష్ట్ర నోడల్ ఏజెన్సీ:** ప్రతి రాష్ట్రం ఒక రాష్ట్ర నోడల్ ఏజెన్సీని నియమించాలి. రాష్ట్ర నోడల్ ఏజెన్సీ (SNA) అనేది డైరెక్టరేట్ లేదా ఒక మిషన్ లేదా రాష్ట్ర ప్రభుత్వం యొక్క సంస్థ కావొచ్చు. SNAపథకం అమలు కొరకు రాష్ట్ర స్థాయిలో కార్యాచరణ ఏజెన్సీగా ఉంటుంది. SNA యొక్క పాత్ర మరియు బాధ్యతల్లో ఇవి చేర్చబడతాయి:

i) వివిధ అధ్యయనాలు నిర్వహించడం;

ii) PIP సిద్ధం చేయడం;

iii) రాష్ట్ర స్థాయి సాంకేతిక సంస్థ మరియు జిల్లా రిసోర్స్ పర్సన్ ల ద్వారా చేపట్టబడిన శిక్షణ మరియు సామర్థ్యాన్ని పెంచే కార్యకలాపాలను పర్యవేక్షించడం

iv) రాష్ట్ర స్థాయి సాంకేతిక సంస్థను బలోపేతం చేయడం;

v) జిల్లా కమిటీల సబ్సిడీ ప్రతిపాదనలను సకాలంలో సమర్పించడం

vi) సాధారణ సౌకర్యాల కల్పన కోసం ప్రణాళికలను సకాలంలో సమర్పించడం

vii) సమూహాల విత్తన మూలధన ప్రతిపాదనలను సకాలంలో సమర్పించడం

viii) బ్రాండింగ్ మరియు మార్కెటింగ్ ప్రతిపాదనలను అభివృద్ధి చేయడం;

ix) జిల్లా రిసోర్స్ పర్సన్స్ ద్వారా సంస్థల యొక్క DPRల కొరకు కు ఇవ్వబడ్డ చేయూత మద్దతును పర్యవేక్షించడం;

x) SPMU యొక్క ఏర్పాటు;

xi) జిల్లా రిసోర్స్ పర్సన్ ల యొక్క నియామకం కొరకు పర్యవేక్షణ మరియు ఆమోదాలు

xii) నిర్ధారిత ఆకృతి లో MoFPIకు వినియోగ ధ్రువీకరణ పత్రములు (UCలు) మరియు సాధారణ పురోగత్వ నివేదికలను సమర్పించడం;

xiii) IEC;

xiv) అత్యుత్తమ విధానాలను పంచుకోవడం

9.3.5 **రాష్ట్ర ప్రాజెక్ట్ నిర్వహణ సంస్థ (SPMU):**

రాష్ట్ర ప్రాజెక్టు నిర్వహణ సంస్థ (SPMU)ని రాష్ట్ర నోడల్ ఏజెన్సీ (SNA) నియమించాలి. SPMU కాంట్రాక్టు ప్రాతిపదికన లేదా SNA యొక్క ప్రత్యేక బదిలీపై లేదా స్వంత సిబ్బందిని నియమించడం ద్వారా నియమించవచ్చు. SPMU సిబ్బంది పూర్తి కాల ప్రాతిపదికన ఈ పథకం పని నిమిత్తం నియమించాలి. పోటీ బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా SNA కూడా ఒక వ్యక్తిగత ఏజెన్సీని SPMUగా నియమించడానికి నిర్ణయించవచ్చు.

9.3.6 SNA పథక వ్యయాలలో 2% పరిపాలనా ఖర్చులుగా అందించబడుతుంది. SPMU యొక్క ఖర్చులు పరిపాలనా కోసం అనుమతించబడ్డ 2% నుండి SNA భరిస్తుంది. SPMU యొక్క సిబ్బంది యొక్క వివరాలు, అర్హతతో సహా సిఫారసు చేయబడ్డ విధంగా ఉంటాయి.

9.3.6.1 పేరా 3.3.6లో సూచించిన విధంగా అన్ని విధుల్లో SNAకు మద్దతు ఇచ్చే కీలక బాధ్యత SPMUకు ఉంటుంది.

### 9.3.7 జిల్లా స్థాయి నిర్మాణాలు

9.3.7.1 **జిల్లా స్థాయి కమిటీ:** జిల్లా స్థాయిలో, జిల్లా స్థాయి కమిటీ (DLC) జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీలో పంచాయతీలు, బ్యాంకులు, విషయ నిపుణులు, విద్యా, సంఘ సంస్థలు, FPOలు/SHGలు మొదలైన వాటి నుంచి ప్రాతినిధ్యం ఉంటుంది. జిల్లా కలెక్టర్ DLC లో సభ్యుడిగా ఉన్న ఇతర వ్యక్తుల కొరకు ఉప ఎంపిక చేయవచ్చు. జిల్లా స్థాయి కమిటీ కూర్పు:

**పట్టిక 5: DLC యొక్క కూర్పు**

| | | |
|---|---|---|
| (i) | జిల్లా కలెక్టర్ | చైర్ పర్సన్ |
| (ii) | GM, DIC, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి | సభ్యుడు |
| (iii) | ఒక గ్రామ పంచాయతీ సర్పంచ్ | సభ్యుడు |
| (iv) | ఒక మండల పరిషత్ అభివృద్ధి అధికారి | సభ్యుడు |
| (v) | జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ | సభ్యుడు |
| (vi) | SHG/FPO ప్రతినిధులు | సభ్యులు |
| (vii) | NABARD ప్రతినిధి | సభ్యుడు |
| (viii) | SRLM జిల్లా ప్రతినిధి | సభ్యుడు |
| (viii) | కలెక్టర్ ద్వారా నామినేట్ చేయబడ్డ ఇతర వ్యక్తులు ఎవరైనా | సభ్యుడు |

9.3.7.2 DLC దిగువ పేర్కొన్న వాటిని బాధ్యత వహిస్తుంది:

i. వ్యక్తిగత సూక్ష్మ (మైక్రో) సంస్థలకు రుణం మరియు రాయితీ కోసం దరఖాస్తుల ఆమోదం;
ii. సాధారణ మౌలిక సదుపాయాలు & సమూహాల కోసం దరఖాస్తులను SNA కి సిఫార్సు చేయడం;
iii. జిల్లా రిసోర్స్ పర్సన్ల ద్వారా సూక్ష్మ (మైక్రో) సంస్థలకు అందించబడు చేయూత మద్దతును పర్యవేక్షించడం;
iv. పోర్టల్ ద్వారా మరియు సమర్థవంతమైన డ్యాష్ బోర్డ్ పర్యవేక్షణ ద్వారా పథకం యొక్క పురోగతిని పర్యవేక్షించడం;
v. అన్ని సంబంధిత సంస్థలతో సమ్మిళితం అయ్యేలా చూడాలి.

### 9.3.8 జిల్లా రిసోర్స్ పర్సన్ (DRP)

9.3.8.1 జిల్లా/ప్రాంతీయ స్థాయిలో, లబ్ధిదారులకు చేయూత మద్దతు అందించడం కొరకు రిసోర్స్ పర్సన్ లను SNA ద్వారా నియమించాలి.

9.3.8.2 DRPలకు ఈ దిగువ అర్హతలుఉండాలి:

i) పేరుపొందిన జాతీయ / అంతర్జాతీయ విశ్వవిద్యాలయం / సంస్థ నుంచి ఆహార

సాంకేతికత / ఆహార విజ్ఞానం లో డిప్లొమా/డిగ్రీ

ii) సాంకేతిక నవీకరణ, కొత్త ఉత్పత్తి అభివృద్ధి, నాణ్యత పరమైన హామీలు, ఆహార భద్రత నిర్వహణ కొరకు ఆహార శుద్ధీకరణ పరిశ్రమలకు సంప్రదింపు సేవలను అందించడంలో 3-5 సంవత్సరాల అనుభవం;

iii) ఆహార సాంకేతికత లో అర్హత సాధించిన వ్యక్తులు అందుబాటులో లేనట్లయితే, ఆహార శుద్ధీకరణ పరిశ్రమలో అనుభవం ఉన్న వ్యక్తులు, బ్యాంకింగ్, DPR తయారీలో నిమగ్నం అయిన వారిని నియమించవచ్చు.

9.3.8.3 DPR తయారు చేయడం, బ్యాంకు రుణం తీసుకోవడం, FSSAI, ఉద్యోగ్ ఆధార్, జిఎస్ టి మొదలైన ఆహార ప్రమాణాలతో సహా అవసరమైన నమోదు మరియు అనుమతు లను పొందడం కొరకు వ్యక్తిగత సంస్థ లు మరియు గ్రూపులకు రిసోర్స్ పర్సన్ ల ద్వారా చేయూత మద్ధతు అందించాలి.

9.3.8.4 బ్యాంకు ద్వారా రుణం మంజూరు చేసిన తరువాత, ప్రతి లబ్ధిదారుని ద్వారా మద్ధతు ఇవ్వబడ్డ రిసోర్స్ పర్సన్ లకు చెల్లింపులు జరపబడతాయి. ప్రతి రిసోర్స్ పర్సన్ కు మంజూరు చేయబడ్డ బ్యాంకు రుణం చెల్లింపు @ రూ.20,000/ ఉంటుంది. బ్యాంకు రుణం మంజూరు చేసిన తరువాత 50% చెల్లింపు చేయబడుతుంది మరియు FSSAI యొక్క ప్రామాణిక సమ్మతి , GST & ఉద్యోగ్ ఆధార్ నమోదు కాబడిన తరువాత మిగిలిన 50% చెల్లింపు చేయబడుతుంది. ప్రాజెక్ట్ అమలు చేయడం మరియు శిక్షణ ఇవ్వబడుతుంది.

9.3.9 రాష్ట్ర నోడల్ విభాగం ఈ పథకం కింద మద్ధతు, దరఖాస్తు ఆమోద ప్రక్రియ మరియు ప్రవాహం నిర్ణయించాలి. DLC, SNA & రాష్ట్ర స్థాయి సాంకేతిక సంస్థల యొక్క సంబంధిత పాత్రలను వారు దిగువ పేర్కొన్న వాటి కొరకు నిర్ణయించాలి:-

(i) వ్యక్తిగత దరఖాస్తు తుది ఎంపిక కొరకు ఆమోద స్థాయి;
(ii) రాష్ట్ర స్థాయిలో సమూహాలు & ఉమ్మడి మౌళిక సదుపాయాల యొక్క అనువర్తన ప్రవాహం;
(iii) శిక్షణ & సామర్థ్యం పెంపు కార్యకలాపాలు మరియు DLC, SNA & రాష్ట్ర స్థాయి సాంకేతిక సంస్థల మధ్య నిర్ణయాలు తీసుకోవడం;
(iv) మార్గదర్శకాలలో పేర్కొన్న ఏజెన్సీల యొక్క పాత్రతో సంబంధం లేకుండా రాష్ట్రంలో దరఖాస్తుల ప్రవాహం మరియు మద్ధతు ప్రక్రియ పై ఈ నిర్ణయం వర్తించబడుతుంది.

### 9.3.10 సమ్మిళితం కొరకు భాగస్వామ్య సంస్థలు

9.3.10.1 ఈ పథకం ద్వారా, ఎస్సీ/ఎస్టీ, మహిళలు, ఔత్సాహిక జిల్లాలు, FPOలు, SHGలు, ఉత్పత్తిదారుల సహకార సంఘాలపై ప్రత్యేక దృష్టి పెడుతుంది. దిగువ పేర్కొన్న సంస్థలు ఈ ప్రాంతాల్లో పనిచేస్తున్నాయి:

a) TRIFED;
b) నేషనల్ ఎస్సీ డెవలప్ మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్;
c) జాతీయ సహకార అభివృద్ధి సహకారం;
d) చిన్న రైతు వ్యవసాయ-వ్యాపార కన్సార్టియం;
e) గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ కింద జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్

9.3.10.2 పైన పేర్కొన్న సంస్థలు వరసగా STలు, SCలు, సహకార సంస్థలు, FPOలు మరియు SHGల యొక్క సంస్థలు / క్లస్టర్ లను గుర్తించడం ద్వారా తమ కార్యకలాపాలను నిర్వహించవచ్చు. ఈ పథకం కింద DPRలు తయారు చేయడానికి మరియు అటువంటి సంస్థల యొక్క, నిధులు మరియు అభివృద్ధి సంబంధిత ప్రతిపాదనలను తయారు చేయడానికి వారు మద్దతు ఇస్తూ అటువంటి ప్రతిపాదనలను రాష్ట్ర PIPలకు అందించాలి. అటువంటి మద్దతు ఇచ్చే

సంస్థలకు చేయూత మద్దతుని కూడా అందించాలి. ఈ ప్రయత్నంలో రాష్ట్రాలతో పాటు భాగస్వామ్య సంస్థల్లో ప్రతి వారు PECలో సభ్యులుగా ఉంటారు.

## 10.0 అధ్యయనాలు & నివేదికలు

**10.1 రాష్ట్ర స్థాయి నవీకరణ ప్రణాళిక (SLUP):** SNA రాష్ట్ర స్థాయి నవీకరణ ప్రణాళిక (SLUP)ని నిర్వహించాలి, దీనిలో దిగువ పేర్కొన్న రెండు భాగాలు ఉంటాయి:

10.1.1 **ప్రాథమిక అంచనాలు**: ODOPని గుర్తించడంపై బేస్ లైన్ అధ్యయనం దృష్టి కేంద్రీకరించాలి. ఈ అధ్యయనం ప్రతి రాష్ట్రంలో 31 జూలై, 2020 నాటికి ముగించాలి. ఈ అధ్యయనం కొరకు, రాష్ట్రాలకు రూ. 2.5 నుంచి 10.0 లక్షల ను అందిస్తారు.

10.1.2 **రాష్ట్ర స్థాయి నవీకరణ ప్రణాళిక:** ODOP పై నిర్ణయం తీసుకున్న తరువాత, రాష్ట్రంలో సవిస్తర అధ్యయనం నిర్వహించాలి. జిల్లాలో ఉత్పత్తి యొక్కశుద్ధీకరణ సంస్థల సంఖ్య, వ్యవసాయ స్థాయి కార్యకలాపాలు, పరిమాణం మరియు ఉత్పత్తి విలువ, సాంకేతికత, ఫార్మ్ గేట్ స్థాయి శుద్ధీకరణ, నిల్వ, గోదాము,శుద్ధీకరణ సంస్థల సంఖ్య, వాటి వివరాలు మొదలైన వాటి గురించి సవిస్తర అధ్యయనం చేయాలి. ఈ అధ్యయనం 31 డిసెంబర్, 2020 నాటికి నిర్వహించబడాలి. రాష్ట్రాలకు పై అధ్యయనం కొరకు ఇవ్వబడ్డ మొత్తం రూ. 10.0 - 75.0 లక్షలు. పైన పేర్కొన్న అధ్యయనాల యొక్క నిబంధనలు (TOR) సిఫారసు చేయబడ్డ విధంగా ఉంటాయి.

**10.2 FPOలు/ప్రొడ్యూసర్ కో-ఆపరేటివ్స్/SHGల యొక్క అధ్యయనం:** పై అధ్యయనానికి సమాంతరంగా NCDC, SFAC, TRIFED, NSCFDC మరియు SRLMల యొక్క సహకారంతో SNAలు, SHG, ప్రొడ్యూసర్ కో ఆపరేటివ్, FPOల యొక్క కార్యకలాపాల పై వివరాలను సేకరించాలి.

**10.3** రాష్ట్ర స్థాయి నవీకరణ ప్రణాళిక లో పేర్కొన్న మౌళిక సదుపాయాలు మరియు ఇతర సదుపాయాలు చేపట్టిన తరువాత, జిల్లాల్లో ODOPల తదుపరి కార్యాచరణ కొరకు మరో అధ్యయనం నిర్వహించాలి. SNA ద్వారా నిర్వహించబడే ఏదైనా ఇతర అధ్యయనాల కొరకు, ప్రాజెక్ట్ అమలు ప్రణాళిక లో అధ్యయనం కొరకు ప్రతిపాదనను చేర్చాలి మరియు ఖర్చు అంచనాలతో పాటుగా MoFPIకు ఆమోదం కొరకు పంపాలి.

## 11.0 ప్రాజెక్ట్ అమలు ప్రణాళిక (PIP)

**11.1** ప్రతి రాష్ట్రం గత సంవత్సరం జనవరి నెలలో సంవత్సరానికి ఒక PIPని సిద్ధం చేయాలి మరియు ఆ సంవత్సరం జనవరి 31 లోగా ఆమోదం కొరకు MoFPIకి పంపాలి. PIP ఆమోదం కొరకు ఇంటర్ మినిస్టీరియల్ ఎంపవర్డ్ కమిటీ ముందు ఉంచాలి. రాష్ట్ర స్థాయి ఆమోద కమిటీ PIPని MoFPIకి సిఫారసు చేయాలి. గత ఆర్థిక సంవత్సరం మార్చి 31లోగా PIPని MOFPI ఆమోదించాలి. 2020-21 సంవత్సరంలో, PIPలు 30 సెప్టెంబర్ 2020 నాటికి ఆమోదం కొరకు రాష్ట్రాలు MoFPIకు పంపాలి.

**11.2** PIPలో దిగువ వివరాలు ఉండాలి:-

i) కేటాయించబడ్డ ఏజెన్సీలు, ఎంపిక చేయబడ్డ సంస్థలు మొదలైన వాటితో సహా రాష్ట్రంలో కార్యక్రమం కొరకు అమలు ఏర్పాట్లు
ii) కేటాయించిన అధికారులతో పాటు రాష్ట్ర నోడల్ ఏజెన్సీ వివరాలు.
iii) SLAC/DLC యొక్క కూర్పు;
iv) SPMU ఏర్పాటు కొరకు వివరాలు మరియు ప్రణాళికలు;
v) జిల్లా రిసోర్స్ పర్సన్ల యొక్క నియామకం కొరకు వివరాలు మరియు ప్రణాళికలు
vi) రాష్ట్ర స్థాయి సాంకేతిక సంస్థ వివరాలు;
vii) పథకం మార్గదర్శకాలకు అనుగుణంగా సంవత్సరం కొరకు ప్రణాళిక చేయబడ్డ కార్యకలాపాలు;

a) ప్రణాళికాబద్ధమైన అధ్యయనాల వివరాలు మరియు పూర్తి చేయడానికి సమయపాలన;
b) విభిన్న సంస్థల కొరకు స్పష్టమైన రోల్ మ్యాట్రిక్స్ తో సంవత్సరం కొరకు ప్రణాళిక చేయబడ్డ శిక్షణల వివరాలు;
c) సబ్సిడీ పంపిణీ, సమూహాలు మరియు వ్యక్తిత్వ సంస్థల సంఖ్య కోసం విస్తృత లక్ష్యాలు
d) జిల్లాల వారీగా క్లస్టర్ల విస్తృత జాబితా;
e) రాష్ట్రంలో ఈ కార్యక్రమంలో సంభావ్య భాగస్వాములుగా గుర్తించబడిన స్వయం సహాయక సంఘాలు/FPOలు/సహకార సంఘాల జాబితా;
f) ఉత్పత్తుల కోసం బ్రాండింగ్ మరియు మార్కెటింగ్ ప్రణాళికల సారాంశం .

viii) సంవత్సరానికి సంబంధించిన అన్ని కార్యకలాపాల కోసం వివరణాత్మక వ్యయ అంచనాలు మరియు బడ్జెట్లు;

ix) ప్రణాళికాబద్ధమైన కార్యకలాపాలను అమలు చేసే వివరణాత్మక రేఖాచిత్రం

x) ప్రతి వ్యక్తి కొరకు కేటాయించబడ్డ స్పష్టమైన పాత్రలు మరియు బాధ్యతలతో భాగస్వాముల మ్యాట్రిక్స్.

**11.3** PIP ఒక ప్రణాళిక & బడ్జెటింగ్ అభ్యాసం. PIP ఆమోదం పొందిన తరువాత, రాష్ట్రాలకు ఇవ్వబడ్డ అధికారాలకు లోబడి వస్తువుల ఖరీదు కొరకు రాష్ట్రాలు ముందుకు సాగాలి.

**11.4** రూ.10 లక్షల వరకు వ్యక్తిగత వస్తువులకు అయ్యే ఖర్చును మంజూరు చేసే అధికారం రాష్ట్రస్థాయి ఆమోద కమిటీకి ఉంటుంది మరియు రూ. 10 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేసే ఏదైనా ప్రతిపాదన, రూ.10 లక్షల కంటే ఎక్కువ రాయితీతో ప్రాజెక్ట్ ల కొరకు DPRలు, రూ. 10 లక్షలు దాటిన రాష్ట్ర స్థాయి సాంకేతిక సంస్థ కొరకు అయ్యే ఖర్చు మొదలైనవి ఆమోదం కొరకు MoFPIకి ఆమోదం కొరకు MoFPIకి పంపబడతాయి.

**11.5** ఒకవేళ NIFTEM మరియు IIFPTలు అయితే, వారి PIP ఆమోదం తరువాత, సంస్థలోపల ఇప్పటికే ఉన్న అధికారాల ప్రతినిధి వర్గం ద్వారా రూ. 10 లక్షల వరకు ఖర్చు చేయడానికి ఉపయోగించబడవలెను. రూ.10 లక్షల కంటే ఎక్కువ ఖర్చు అయ్యే ఏదైనా ప్రతిపాదన, నిర్దిష్ట ప్రతిపాదన వలే ఆమోదం కొరకు MoFPIకు పంపబడుతుంది.

## 12.0 నిధుల బట్వాడా

**12.1** ఈ పథకం కేంద్ర ప్రాయోజిత పథకం, కేంద్ర, రాష్ట్రాల మధ్య ఈ క్రింది వాటాలను పంచుకుంటోంది.

i) 60:40 వద్ద కేంద్ర-రాష్ట్ర వాటా;
ii) 90:10 కేంద్రం మరియు హిమాలయన్/ ఈశాన్య రాష్ట్రాల మధ్య భాగస్వామ్యం;
iii) కేంద్ర, శాసనసభ ఉన్న యుటిలు మధ్య 60:40 శాతం విభజన;
iv) శాసనసభ లేని యుటిలు 100% నిధులను కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది

**12.2** దిగువ పేర్కొన్న భాగాలను కేంద్ర ప్రభుత్వం 100% భరించాల్సి ఉంటుంది:

i) సామర్థ్యం పెంపు & శిక్షణ;
ii) MoFPI కొరకు జాతీయ PMU యొక్క పరిపాలనా వ్యయం
iii) దృశ్యశ్రవణ, ముద్రణ పదార్థాల అభివృద్ధి, విభాగ పద్ధతుల యొక్క అభివృద్ధి మొదలైన వాటి పరంగా జాతీయ స్థాయిలో శిక్షణ మద్దతు;
iv) MIS;
v) సాంకేతికతలు, ఉత్పత్తులు మొదలైన వాటి అభివృద్ధి;
vi) జాతీయ స్థాయి భాగస్వామ్య సంస్థలకు మద్దతు;
vii) జాతీయ స్థాయిలో ప్రచార కార్యక్రమాలు;
viii) భారత ప్రభుత్వం ద్వారా నేరుగా చేయబడే ఏదైనా ఇతర ఖర్చులను 100% MoFPI భరిస్తుంది.

**12.3** మొదటి సంవత్సరంలో కేంద్ర/ రాష్ట్రప్రభుత్వాలు ఖర్చు చేసిన ఖర్చును 100% భారత ప్రభుత్వం భరిస్తుంది. రాష్ట్ర బడ్జెట్ లు ఆమోదం పొందిన తరువాత ఈ పథకం ప్రారంభించబడింది కనుక ఇది జరుగుతోంది. అందువల్ల, అనుబంధ బడ్జెట్ లు ఆమోదం పొందిన తరువాత మాత్రమే రాష్ట్రాలు నిధులను అందించవచ్చు. మొదటి సంవత్సరంలో చేసిన ఖర్చును వచ్చే నాలుగేళ్లలో రాష్ట్రాలకు సమానంగా బదలాయించే నిధుల్లో 60:40 నిష్పత్తిలో సర్దుబాటు చేస్తారు.

**12.4** ఆమోదించబడ్డ PIP ఆధారంగా, తక్షణ గత విడుదల కాకుండా ఉన్న ఇతర వాయిదాల కొరకు, వినియోగ ధ్రువీకరణ పత్రము (UC) తరువాత రెండు వాయిదాల్లో ఒకే సంవత్సరంలో రాష్ట్రాలకు నిధులు అందించబడతాయి. 2020-21 సంవత్సరంలో బదిలీ అయిన నిధులకు UC అవసరం లేదు.

**12.5** PMUలు, అధ్యయనాలు & శిక్షణ కోసం పరిపాలనా వ్యయం, 2020-21 యొక్క రెండవ/మూడవ త్రైమాసికంలో రాష్ట్రాలకు మంజూరు చేయబడుతుంది. అనంతరం PIP ఆమోదం పొందిన తరువాత, 2020-21 పూర్తి సంవత్సరానికి నిధులను ఒకే విడతలో రాష్ట్రాలకు అందించబడతాయి.

## 12.7 షెడ్యూల్డ్ కులాల (SC)/ షెడ్యూల్డ్ తెగ (ST)/ ఈశాన్య ప్రాంతం (NER) కొరకు కేటాయింపు

12.7.1 SC/ST, NER లకు బడ్జెట్ కేటాయింపుల్లో ప్రత్యేక కేటాయింపులు చేస్తారు. ఈ నిధులను రాష్ట్రాలలోని SC/STల జనాభా ఆధారంగా రాష్ట్రాలకు కేటాయిస్తారు. అలాంటి ఎస్సీ/ఎస్టీ కేటాయింపులు SC/ST వ్యక్తుల యొక్క స్వంత సంస్థలకు పథకం కింద ప్రయోజనాలు ఇవ్వడం కొరకు మాత్రమే వినియోగించవచ్చని తెలిపారు. సమూహాల విషయానికి వస్తే, అటువంటి సమూహాల్లో 50% కంటే ఎక్కువ మంది SC/ST వర్గానికి చెందినట్లయితే

మాత్రమే అటువంటి నిధులను ఉపయోగించగలరు. ఈశాన్య రాష్ట్రాల విషయంలో, అటువంటి రాష్ట్రాల్లో అటువంటి నిధులను ఉపయోగించడానికి సంబంధించిన నిబంధనలను పాటించడం కొరకు ఈ పథకం కింద కేటాయింపులు చేయబడతాయి.

## 13.0 రుణ అనుసంధానం

**13.1** ఈ పథకం కింద ప్రధాన వ్యయం సూక్ష్మ (మైక్రో) ఆహార శుద్ధీకరణ సంస్థలకు గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు 35% రుణ అనుసంధాన రాయితీ. అదనంగా, మూలధన పెట్టుబడి కొరకు సమూహాలకు 35% రుణ అనుసంధాన రాయితీ , సాధారణ మౌళిక సదుపాయాల కొరకు 35% రుణ అనుసంధాన రాయితీ అందించబడుతుంది. ఈ రాయితీలు బ్యాంకు ద్వారా రుణం మంజూరు చేసిన తరువాత రుణ బ్యాంకుకు బదిలీ చేయబడతాయి.

**13.2** జాతీయ స్థాయిలో, బ్యాంకులకు రాయితీని పంపిణీ చేయడానికి మరియు బ్యాంకులతో అనుబంధం కొరకు నోడల్ బ్యాంకు నియమించబడుతుంది.

**13.3** రుణాన్ని మంజూరు చేసే బ్యాంకు లబ్ధిదారుడి పేరిట ఒక అర్ధం ఖాతాను తెరుస్తుంది. రుణబ్యాంకు జాతీయ స్థాయిలో నోడల్ బ్యాంకుకు రుణం మంజూరు చేసే వాస్తవాన్ని నివేదించాలి. ఈ సమాచారం అందుకున్న తరువాత, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వం తన యొక్క రాయితీలో 40% మరియు 60% వాటాను నోడల్ బ్యాంకుకు బదిలీ చేయాలి. నోడల్ బ్యాంకు రాయితీలో 60% కేంద్ర వాటాను మరియు రాయితీ యొక్క 40% రాష్ట్ర వాటాను కలిపి సంబంధిత రుణ బ్యాంకు శాఖకు బదిలీ చేస్తుంది. ఆ బ్యాంకు శాఖ ఈ మొత్తాన్ని లబ్ధిదారుని యొక్క అర్ధం ఖాతాలో ఉంచాలి. రుణ బ్యాంకు మంజూరు చేయబడ్డ రుణ మొత్తాన్ని మరియు లబ్ధిని కలిపి మొత్తం రుణంగా సాధారణ బ్యాంకింగ్ విధానానికి అనుగుణంగా మొత్తం రుణాన్ని లబ్ధిదారుడు/సరఫరాదారు కు అందించాలి.

**13.4** ఒకవేళ రుణం యొక్క చివరి విడత పంపిణీ నుంచి మూడు సంవత్సరాల కాలం తరువాత, లబ్ధిదారుడి ఖాతా ఇంకా ప్రామాణికమైనది, మరియు సంస్థ నడపబడినట్లయితే, ఈ రాయితీ మొత్తం లబ్ధిదారుడి యొక్క బ్యాంకు ఖాతాలో సర్దుబాటు చేయబడుతుంది. ఒకవేళ రుణం బట్వాడా చేయబడ్డ తేదీ నుంచి మూడు సంవత్సరాల ముందు ఖాతా NPAగా మారినట్లయితే, లబ్ధిదారుని ద్వారా తిరిగి చెల్లించే దిశగా బ్యాంకు ద్వారా రాయితీ మొత్తం సర్దుబాటు చేయబడుతుంది. ఒకవేళ ప్రామాణిక ఖాతా విషయంలో రుణ మొత్తానికి విరుద్ధంగా మూడు సంవత్సరాల తరువాత రాయితీ మొత్తాన్ని సర్దుబాటు చేసినట్లయితే, రుణగ్రహీత ద్వారా, మంజూరు చేయబడ్డ రుణ మొత్తం నుంచి రాయితీ మొత్తానికి ( రాయితీ అందిన తేదీ నుంచి) సమానంగా వడ్డీ చెల్లించబడదు.

**13.5** ఈ పథకం కింద అందించబడే రుణాల కొరకు రుణ హామీ కవరేజీ యొక్క ప్రయోజనాన్ని సూక్ష్మ (మైక్రో) & చిన్న తరహా సంస్థల కొరకు రుణ హామీ ట్రస్ట్ కింద రుణగ్రహీతకు వారి సాధారణ నియమనిబంధనల కింద జాతీయ రుణ హామీ ట్రస్టీ కంపెనీ ద్వారా అందించాలి. MSMEలు 2018 కు పెరిగిన రుణం మేరకు కొరకు వడ్డీ ఉపసంహరణ పథకం కింద 2% వడ్డీ ఉపసంహరణ బకాయి పై రుణగ్రహీతలకు లభ్యం అవుతుంది.

**13.6** నెలవారీ లేదా త్రైమాసిక ప్రాతిపదికన ఒకే మొత్తంగా పంపించడం కంటే, దరఖాస్తులను సాధారణ ప్రాతిపదికన బ్యాంకులకు పంపించే విధంగా SNA ద్వారా ధృవీకరించాలి.

**13.7** దరఖాస్తుదారుడి యొక్క ప్రాథమిక KYCతో పాటుగా ప్రతిపాదనలను బ్యాంకు శాఖలకు పంపించాలి. రుణ మంజూరు ప్రక్రియ సమయాన్ని తగ్గించడం కొరకు, సంస్థ/యంత్రాల స్థాపన సంబంధిత నమోదు, ప్రభుత్వ అనుమతులు, భూమి యొక్క యాజమాన్య పత్రాలు మొదలగు అన్ని అవసరమైన పత్రాలతోపాటుగా రుణ దరఖాస్తులను బ్యాంకుకు పంపాలి. దరఖాస్తులు పూర్తి ప్రాజెక్టు వివరాలను కలిగి ఉండాలి మరియు DPR స్థానికత యొక్క ఆర్థిక సామర్థ్యానికి అనుగుణంగా ఉండాలి. ప్రాజెక్ట్ ఆర్థిక సామర్థ్యం యొక్క సహేతుకమైన అంచనా ఆధారంగా ప్రాజెక్ట్ ఖర్చు వాస్తవికంగా ఉండాలి.

## 14.0 MIS

**14.1** ఈ పథకం మరియు మొత్తం సమాచార ప్రవాహం, ప్రతిపాదనల ఆమోదం మొదలైనవి ఆన్ లైన్ విధానంలో పర్యవేక్షించబడును. ఈ పర్యవేక్షణ కొరకు MIS ను, MoFPI అభివృద్ధి చేయాలి. దిగువ సమాచార ప్రవాహం/అనుమతులు MIS పై జరుగుతాయి:

i) రాష్ట్రాలు పంపిన PIP కొరకు ప్రతిపాదనలు మరియు MoFPI ద్వారా చేయబడిన ఏవైనా మార్పులతో సహా వాటి యొక్క ఆమోదం

ii) జాతీయ స్థాయి శిక్షణా సంస్థలు పంపిన PIP కొరకు ప్రతిపాదనలు మరియు MoFPI ద్వారా చేయబడిన ఏవైనా మార్పులతో సహా వాటి యొక్క ఆమోదం;

iii) వ్యక్తిగత సూక్ష్మ (మైక్రో) ఆహార శుద్ధీకరణ సంస్థల ద్వారా సమర్పించబడ్డ రుణాల కొరకు దరఖాస్తు;

iv) DPR మరియు అందించిన చేయూత మద్ధతు వివరాలను అప్‌లోడ్ చేయడం;

v) వ్యక్తిగత సంస్థ లకు అందించబడ్డ శిక్షణ మద్ధతు వివరాలు;

vi) రుణ ప్రతిపాదనలను బ్యాంకులకు పంపడం;

vii) బ్యాంకు రుణం మంజూరు కు సంబంధించిన వివరాలను అప్ లోడ్ చేయడం;

viii) సమూహాలతో సహా ఏదైనా వ్యక్తి లేదా ఏజెన్సీకి చేయబడే ఏదైనా చెల్లింపు మరియు ఖాతాల నిర్వహణ;

ix) సమూహాలు మరియు వ్యక్తులకు శిక్షణ పరంగా, చేయూతపరంగా అందించబడ్డ ఏదైనా మద్ధతు

x) పథకం కింద ఎంపిక చేయబడ్డ ప్రతి వ్యక్తి మరియు సమూహాల కొరకు ఒక ఖాతాపద్దు ఉండాలి. ఈ ఖాతాపద్దు, వ్యక్తిగత మరియు సమూహాలకు ఆర్థిక కార్యకలాపాలు, రుణాల బట్వాడా మొదలైన అన్ని రకాల మద్ధతు వివరాలను అందించాలి.

xi) పథకం కింద ఏదైనా సంస్థకు SNA/ MoFPI ద్వారా చేయబడ్డ అన్ని చెల్లింపులు MISలో నమోదు చేయాలి. పథకం కింద చేపట్టే అన్ని కార్యకలాపాలను MIS లో నమోదు చేయాలి.

xii) MIS ను MoFPI అభివృద్ధి చేస్తుంది. నిర్వహణ మరియు పర్యవేక్షణ కొరకు అయ్యే అన్ని ఖర్చులను MoFPI భరిస్తుంది.

## 15.0 నిపుణుల సంస్థల ఎంపిక

15.1 మార్కెటింగ్, పరిశోధన, ఉత్పత్తి అభివృద్ధి, ప్యాకేజింగ్, బ్రాండింగ్, శిక్షణ, చేయూత మద్ధతు మొదలైన వాటిలో నైపుణ్యం కలిగిన ప్రభుత్వ మరియు వ్యక్తిగత సంస్థలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. ఈ ప్రతి కార్యకలాపాల కొరకు, MoFPI జాతీయ స్థాయిలోని సంస్థలను ఎంపిక చేస్తుంది. ఈ సంస్థల యొక్క సేవలను రాష్ట్రాలు వినియోగించుకోవచ్చు. రంగంలో నిపుణులను మదింపు చేయడం కొరకు పారదర్శకప్రక్రియ ద్వారా ఎంపిక చేయబడుతుంది. ఈ ఎంపిక చేసిన సంస్థలకు ఆర్థిక ప్రతిపాదనలను ఆహ్వానించిన తరువాత రాష్ట్రాలు పని కేటాయింపు చేయాలి

## 16.0 సమీకరణ

**16.1** ఆహార శుద్ధీకరణ సంస్థలకు ఈ పథకం కింద మద్ధతు ఇవ్వబడుతుంది మరియు దిగువ ప్రభుత్వ పథకాల కింద ప్రయోజనాలకు అర్హత కలిగి ఉంటుంది:

i) జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ - స్వయం సహాయక సంస్థలకు విత్తన పెట్టుబడి, శిక్షణ, చేయూత మద్ధతు మరియు వడ్డీ ఉపసంహరణ అందించడం;

ii) స్టార్టప్ విలేజ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ప్రోగ్రామ్ (SVEP) - ఇది NRLM లో భాగమైన కేంద్ర ప్రాయోజిత పథకం, కమ్యూనిటీ ఎంటర్ ప్రైజెస్ ఫండ్ (CEF) ద్వారా శిక్షణ, చేయూతమరియు మద్ధతు ద్వారా గ్రామీణ అంకురసంస్థ లకు మూలధన మరియు సాంకేతిక మద్ధతుని అందిస్తుంది, ఇది వ్యక్తిగత వ్యవస్థాపకులకు రూ. 1 లక్ష వరకు రుణం మరియు సమూహ వ్యవస్థాపకులకు 12% వడ్డీతో రూ. 5 లక్షల వరకు రుణంగా అందిస్తుంది.

iii) MSMEలకు పెరుగుతున్న రుణం కొరకు వడ్డీ ఉపసంహరణ పథకం 2018- బకాయి బ్యాలెన్స్ పై 2% వడ్డీ ఉపసంహరణ;

iv) క్రెడిట్ గ్యారెంటీ ట్రస్ట్ ఫండ్ ఫర్ మైక్రో & స్మాల్ ఎంటర్ ప్రైజెస్ (CGTMSE) రూ.2 కోట్ల వరకు అనుషంగిక ఉచిత రుణం;

v) PM ముద్రా యోజన రూ.10 లక్షల వరకు రుణం;

vi) సృజనాత్మకత, గ్రామీణ పరిశ్రమ మరియు వ్యవస్థాపకత్వం (ASPIRE) యొక్క ప్రచారం కొరకు పథకం;

vii) గ్రామీణ పరిశ్రమల పునరుత్పత్తి కోసం నిధుల పథకం (SFURTI);

viii) MSEs కొరకు పబ్లిక్ ప్రొక్యూర్ మెంట్ పాలసీ;

ix) బ్యాక్ వర్డ్ & ఫార్వర్డ్ అనుసంధానాలు, వ్యవసాయ ఉత్పత్తి క్లస్టర్, కోల్డ్ చైన్ మొదలైన వివిధ ఇతర MoFPI పథకాల కింద లభ్యం అయ్యే ప్రయోజనాలు క్లస్టర్ లు/ సమూహాలకు మద్ధతు అందించడం కొరకు ఉపయోగించబడుతుంది.

x) మార్గదర్శకాల పరిధిలో ఉన్న సందర్భంలో మాత్రమే, స్వయం సహాయక సంఘాలకు నైపుణ్య శిక్షణ కోసం PMKVY మరియు NRLM ల నుంచి మద్ధతు అందించబడుతుంది. తక్కువ కాలం ఆన్ సైట్ శిక్షణల ప్రయోజనాల కొరకు, NRLM మరియు PM FME పథకం నుంచి ప్రత్యేకంగా రూపొందించబడి మద్ధతు అందించబడుతుంది.

सत्यमेव जयते

**ఆహార శుద్ధీకరణ పరిశ్రమల మంత్రిత్వ శాఖ**
**భారత ప్రభుత్వం**

**Follow us on :** MOFPIIndia MOFPI_GOI

SHARAD